అక్షర విజేత
RNI NO :- TELTEL/2021/81079
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల పాఠకుల మన్ననలు పొందిన విజేత దిన పత్రిక లో పని చేయుటకు తెలంగాణ . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి బ్యూరో ఇంచార్జీ ,స్టాఫ్ రిపోర్టర్ లు ,నియోజకవర్గ రిపోర్టర్ లు , మండల రిపోర్టర్ లు గా పని చేయుటకు ఆసక్తి ఉన్న , అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. పూర్తి వివరాలకు సప్రదించాల్సిన నెంబర్.
ఎడిటర్: డా. బి అనిల్ కుమార్ 7702866885 , 8090606049
www.aksharavijetha.com
epaper.aksharavijetha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి :04 సంచిక 337 హైదరాబాద్ సంపాదకులు బి అనిల్ కుమార్ ఆదివారం 27-07-2025 పేజీలు:12 వెల:6.00 రూ

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసిన రాజేంద్ర నగర్ పోలీసులు

రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

2




# కార్యకర్తలు లేని రాజకీయాలు

## దేశ భవిష్యత్ కు ప్రమాదకరం

2




ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి

దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయి

కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోంది

సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్షర విజేత:** నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి

## హైవేపై కూలిన విమానం

పైలట్‌తో సహా ఇద్దరు మృతి



**అక్షర విజేత,డెస్క్:**ఇటలీలో ఘోర విమానం ప్రమాదం చోటుచేసుకుంది. ఒక చిన్న విమానం హైవేపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టుండి రోడ్డుపై కుప్పకూలింది. దీంతో విమానం కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఇద్దరు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బహుశా విమానం కంట్రోల్ తప్పి ఉంటుందని, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేద్దామనుకున్న సమయంలో.. ఆ ఫ్లైట్ నోస్‌డైవ్ చేసి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కిందకు డైవ్ చేసిన ఆ విమానం హైవేను ఢీకొట్టింది. ఫ్రేషియా ఆర్జీ అల్ట్రాలైట్ విమానాన్ని కార్బన్ ఫైబర్‌తో తయారు చేశారు. వింగ్ వెడల్పు 30 ఫీట్లు ఉంటుంది. చాలా వేగంగా ఆ విమానం రోడ్డును ఢీకొనడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. విమానం పేలిన సమయంలో ఇద్దరు బైకర్లు గాయపడ్డారు.

## కేసీఆర్ పేరు లేకుండా

# రేవంత్ రెడ్డి మాట్లాడలేడు



2

రేవంత్ రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకుంటున్నాడు

మన ఆత్మగౌరవ నినాదమే జై తెలంగాణ

తెలంగాణ ఉద్యమ సమయంలో

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అంతా రాజీనామా చేశారు

కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరే రాజీనామా చేయకుండా పారిపోయారు

మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,అక్షర విజేత:**సీఎం రేవంత్ రెడ్డికి నచ్చని ఒకే ఒక నినాదం జై తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అల్లు అర్జున్, బాలకృష్ణ కూడా జై తెలంగాణ అన్నారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం జై తెలంగాణ అని అనడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో

## విరమణకు పిలుపునిచ్చిన కాంబోడియా

థాయిలాండ్, కంబోడియా మధ్య ఘర్షణలు

కంబోడియాలో 13 మంది, థాయిలాండ్ లో 15 మంది మృతి

ఇరు దేశాల మధ్య రాకెట్ దాడులు, ఫిరంగి కాల్పులు

ఐక్యరాజ్యసమితిలో వాడీవేడిగా చర్చ

2



**అక్షర విజేత,డెస్క్:**కంబోడియా మరియు థాయిలాండ్ మధ్య సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో కంబోడియా తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. కంబోడియా తక్షణ మరియు బేషరతు కాల్పుల విరమణను కోరుతోందని, దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం చూస్తోందని ఆ దేశ

## ష్యా చమురుపై ఈయూ ఆంక్షలు

## భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ !

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2

రష్యాను ఆర్థికంగా బలహీనపరిచేందుకు ఈయూ చర్యలు

రష్యాను ఏకాకిని చేయాలనే ప్రయత్నం




**అక్షర విజేత,డెస్క్:**యూరోపియన్ యూనియన్ (ఈయూ) రష్యా చమురుపై విధించిన ఆంక్షలు భారతీయ షిప్పింగ్ కంపెనీలపైనా, భారతీయ నౌకా కెప్టెన్లపైనా ప్రభావం చూపుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ అనే షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ విభాగం ఈ ఆంక్షల వల్ల ప్రభావితమైంది. అంతేకాకుండా, క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ కెప్టెన్ అభినవ్ కమల్‌పై కూడా ఈ ఆంక్షలు దెబ్బ పడింది.రష్యా క్రూడ్ ఆయిల్ లేదా పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే నౌకలకు కెప్టెన్ అభినవ్ కమల్ మెటీరియల్, సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఈయూ ఆంక్షలు ఎదుర్కొన్న ఏకైక భారతీయ పౌరుడు ఆయనే.ఇక, ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ సంస్థ రష్యన్ వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొన్న నౌకలకు ఆశ్రయం కల్పించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ యూనియనేతర సంస్థలు ఇప్పటికీ ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్‌తో వ్యాపారం చేయగలిగినప్పటికీ,

## ట్యాంకర్ టైర్ కింద పడి

# యువతి ఆర్తనాదాలు

స్కూటీని ఢీ కొట్టిన ట్యాంకర్.. తీవ్రగాయాలతో తండ్రి మృతి

మృత్యువుతో పోరాడుతూ కాపాడాలని యువతి ఆర్తనాదాలు

అంబులెన్స్ వచ్చేలోగా ప్రాణాలు విడిచిన యువతి

2




**హైదరాబాద్,అక్షర విజేత:**స్కూటీపై వెళుతున్న తండ్రీకూతుళ్లను ఓ ట్యాంకర్ ఢీ కొట్టడంతో వారు అక్కడికక్కడే చనిపోయారు. తండ్రి వెంటనే మరణించగా.. ట్యాంకర్ టైర్ కింద పడిన కూతురు రక్తమోడుతూ కాపాడాలని వేడుకోవడం స్థానికులను కంటతడి పెట్టించింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఈ రోజు ఉదయం చోటుచేసుకుందీ ఘోర ప్రమాదం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షాద్ నగర్ కు చెందిన మచ్చేందర్ తన కూతురు మైత్రిని కాలేజీ బస్సు ఎక్కించేందుకు స్కూటీపై

## ఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు

మొదటి పేజీ తరువాయి,

హుజురాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై రాజేంద్ర నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇక, నిన్న సీఎంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో కౌశిక్ రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ కార్యకర్తలు చెబుతున్నారు. కాగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు మోహరించారు.

## కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడలేడు

మొదటి పేజీ తరువాయి,

శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకుంటున్నాడని అన్నారు. కేసీఆర్ పేరు లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడలేడని తెలిపారు. మన ఆత్మగౌరవ నినాదమే జై తెలంగాణ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు అంతా రాజీనామా చేశారని గుర్తుచేశారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరే రాజీనామా చేయకుండా పారిపోయారని తెలిపారు. రేవంత్ రెడ్డి తన రాజీనామాను జిరాక్స్ పేపర్ మీద ఇచ్చారని పేర్కొన్నారు.
ఉద్యమ జ్ఞాపకాలను చెరిపివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ 14 ఏండ్ల పోరాటం, ఆమరణ దీక్ష భవిష్యత్ తరాలకు చెప్పాలని అన్నారు. లేకపోతే చంద్రబాబు, రేవంత్ రెడ్డి కలిసి మన అస్థిత్వాన్ని దెబ్బకొట్టాలని చూస్తున్నారని తెలిపారు. తెలంగాణ తల్లిని మార్చారని, తెలంగాణ లోగోలో కాకతీయ తోరణం తీసేస్తానని అంటాడని చెప్పారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయలేదని అన్నారు. మన అస్థిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోని మలిదశ ఉద్యమానికి ఊతం ఇచ్చింది యూనివర్సిటీ విద్యార్థులే అని తెలిపారు. ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న విద్యార్థి నాయకులు ఎంతోమందికి కేసీఆర్ ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తుచేశారు. ఇక్కడికి వచ్చిన వారిలో కూడా భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించే వాళ్లు ఉన్నారని తెలిపారు.
గతంలో అన్ని పథకాల్లో స్కామ్‌లు జరిగాయని కేసీఆర్‌కు అధికారులు చెప్పారని హరీశ్ రావు తెలిపారు. కానీ తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత తనపై ఉందని.. కాంగ్రెస్ నేతలపై పగబట్టుడు, లోపల వేయడం తన పనికాదని కేసీఆర్ అన్నారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధే తన ధ్యేయమని చెప్పారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ బిడ్డలకే చెందేలా చేశారని అన్నారు. నియామకాల్లో లోకల్ రిజర్వేషన్లు తెచ్చారని అన్నారు. కేసీఆర్ రెండేళ్లు పోరాడి, రాష్ట్రపతిని ఒప్పించి 95 శాతం నియామకాలు తెలంగాణ ప్రజలకే దక్కేలా చేశారని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి పాలనలో నిధులు ఢిల్లీకి, ఏపీకి వెళు _న్నాయని అన్నారు. రేపటితరం యువకులుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ట్యాంకర్ టైర్ కింద పడి యువతి ఆర్తనాదాలు

మొదటి పేజీ తరువాయి,

బయలుదేరాడు. షాద్ నగర్ చౌరస్తా వద్ద వేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్ వారి స్కూటీని ఢీకొట్టింది. దీంతో మచ్చేందర్ అక్కడికక్కడే మరణించారు. మైత్రి లారీ టైర్ల మధ్యలో ఇరుక్కుపోయి తీవ్రగాయాలపాలైంది. మృత్యువుతో పోరాడుతూ.. 'అంకుల్ నన్ను కాపాడండి ప్లీజ్' అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. మైత్రి అతి కష్టమ్మీద తన మొబైల్ ను సమీపంలో ఉన్న ఒక వ్యక్తికి ఇచ్చి, కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని కోరింది.అదే సమయంలో.. స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్ రావడంతో ప్రమాదం విషయం చెప్పి కుటుంబ సభ్యులకు సమచారం అందించాలని స్థానికులు కోరారు. అంబులెన్స్ కు ఫోన్ చేసి రప్పించేలోగా తీవ్ర రక్తస్రావం కారణంగా మైత్రి ప్రాణాలు కోల్పోయింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్ మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## షా్య చమురుపై ఈయూ ఆంక్షలు

### భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ !

మొదటి పేజీ తరువాయి,

ప్రపంచ సముద్ర రంగం మరియు యూరోపియన్ యూనియన్‌ల మధ్య విస్తృత సంబంధాల కారణంగా కెప్టెన్ కమల్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ ఆంక్షల కారణంగా అతను ఈయూ అనుబంధ నౌకలకు సేవలను అందించడం లేదా స్వీకరించడం కుదరదు.ఈయూ ఆంక్షలు నయారా ఎనర్జీ లిమిటెడ్ అనే భారతీయ రిఫైనరీ కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపడం ప్రారంభించాయి. ఈ రిఫైనరీలో రష్యన్ సంస్థ రోస్‌నెఫ్ట్ కి 49.13 శాతం వాటా ఉంది. షిప్పింగ్ ఆపరేటర్లు నయారా ఎనర్జీతో ఉత్పత్తుల ఎగుమతులు మరియు ముడి చమురు దిగుమతులకు సహకరించడానికి వెనుకాడటంతో, కొన్ని రవాణాలు రద్దయ్యాయి. అయితే, భారతదేశం ఇతర దేశాలు విధించిన ఏకపక్ష ఆంక్షలను ఇప్పటికీ తిరస్కరిస్తోంది.

## విరమణకు పిలుపునిచ్చిన కాంబోడియా

మొదటి పేజీ తరువాయి,

*వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘర్షణలు ప్రాథమికంగా ప్రెయా విహార్ మరియు ప్రసాత్ తా మ్యూన్ థామ్ దేవాలయాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి, ఇరు దేశాలు పరస్పరం రాకెట్లు మరియు ఫిరంగి దాడులు చేసుకున్నాయి.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఈ ఘర్షణలపై చర్చ జరగ్గా... కంబోడియా విచక్షణారహిత మరియు అమానవీయ దాడులు చేసిందని థాయిలాండ్ ఆరోపించింది. అయితే, కంబోడియా రాయబారి థాయిలాండ్ వాదనను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము సంయమనం పాటిస్తున్నామని, దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని నొక్కి చెప్పారు.ఘర్షణల కారణంగా కంబోడియాలో ఎనిమిది మంది సైనికులతో సహా కనీసం 13 మంది మరణించారు. 35,000 మందికి పైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్ళవలసి వచ్చింది. థాయిలాండ్‌లో 15 మంది మరణించారు... 46 మంది గాయపడ్డారు. సరిహద్దు ప్రాంతాల నుంచి 138,000 మందికి పైగా ప్రజలను తరలించారు.మే నెలలో కంబోడియా సైనికుడు చంపబడిన తర్వాత చెలరేగిన ప్రస్తుత సంక్షోభం, సుదీర్ఘకాలంగా సాగుతున్న వివాదానికి కొనసాగింపు అని చెప్పాలి. 2008 మరియు 2011 మధ్య గతంలో కూడా ఘోరమైన ఘర్షణలు జరిగాయి. 11వ శతాబ్దపు ప్రెయా విహార్ హిందూ దేవాలయంపై కంబోడియా సార్వభౌమత్వాన్ని 1962 అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు ధృవీకరించినప్పటికీ, అది వివాదానికి కేంద్ర బిందువుగా ఉంది.*

## కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరం

మొదటి పేజీ తరువాయి,

చెప్పారు.దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా వివిధ హొదాల్లో జైపాల్ రెడ్డి గారు పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు.
అలా అని సోనియాగాంధీ నాతో చెప్పారు
స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్పతనం గురించి చెబుతూ సీఎం రేవంత్ ఇంకా ఏమన్నారంటే.. '1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డి గారితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించేవారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి గారి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియా గాంధీ ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదు. ' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## శివంపేటలో శ్రావణ సందడి వచ్చేసింది.!!

అక్షర విజేత, శివంపేట.
శివ్వంపేట మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సంతోషిమాత దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సంతోషిమాత అమ్మవారి కి పంచామృతాలు, పవిత్ర జలాలతో ప్రత్యేక అభిషేకం పూజలు చేశామని పూజారి శాస్త్రుల శ్రీ హర్ష తెలిపారు. ఈ సందర్భంగా పూజారి శాస్త్రుల శ్రీ హర్షశర్మ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో శ్రావణ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. మహావిష్ణువుకు ప్రీతికర మైన మాసం ఇది. అన్ని శుభకార్యాలకు శ్రావణం అనుకూలం మహిళలు వ్రతాలు ఆచరిస్తారని అన్నారు. సంతోషిని మాత అమ్మవారికి భక్తులు పలు విధ ద్రవ్యాలు, గాజులు, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి, రకరకాల సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారికి ధూప, దీపం, పండ్లు, ఫలాలు నైవేద్యం సమర్పించి మంగళహారతి చేశారు.సంతోషి మత రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కమలాపూర్ లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి జీవితంలో మరిచిపోలేని అవమనం..

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బొమ్మ గాడిద మీద పెట్టి ఊరేగింపు.

అక్షర విజేత, కమలాపూర్
హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్న ఆదేశాల మేరకు కమలాపూర్ మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని , కౌశిక్ రెడ్డి కి బుద్ధి వచ్చేలా గాడిదకి కౌశిక్ రెడ్డి ఫోటో ని తగిలించి ఊరేగిస్తూ నిరసన తెలుపుతూ మరోసారి ఇలాంటి తప్పడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగననీయం కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ దిష్టి బొమ్మ తగలబెట్టిన కమలాపూర్ మండల నాయకులు, బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించడం జరిగింది, ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మౌటం కుమారస్వామి, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాహుల్, యూత్





కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు గాలిబ్ నవీన్, ఆడెపు శ్రీకాంత్, మొగిలి జల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజి రెడ్డి, పుల్లూరు శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, కెత్తే రవి, ధర్మల సదానందం, కంభంపాటి ప్రసాద్, రామచందర్, వాసాల శ్రీనివాస్, మనీష్, పుల్ల శోభన్, బండి కుమారస్వామి, మారేపల్లి మహేష్, రాజ్ కుమార్, సుభాష్ , కనకరత్నం, దేవేందర్ ,మొండిద్దుల నాగరాజు, తాటిపాముల రాములు, రమణారెడ్డి, గణేష్, సత్యపాల్, తోట శంకరయ్య, వోల్లాల శ్రీనివాస్ ,పైసా శరత్, తాళ్లపల్లి గణేష్, కనకరత్నం, జక్కుల రాజు, వంగ రామకృష్ణ, గంద్రకోట రఘుపతి, ఇస్తారి, అనిల్, పాకరాజు, పాక చంద్రమౌళి, పాక అనిల్, భాష బోయిన రమేష్, ఎర్ర గొల్ల అనిల్, గోల్కొండ సదానందం, బండి కుమార్ స్వామి, కొత్తపల్లి రాజు, పూజారి రమేష్, మేకల అనిల్, కొలుగూరి కుమార్, పెరమళ్ళ పరశురామ్ గౌడ్, శనిగరపు రమేష్, పుల్ల సునీల్, అంకర్ అశోక్ సమ్మిరెడ్డి, సుదర్శన్, సమ్మిరెడ్డి, శివానందం, కృష్ణమూర్తి, తక్కలపల్లి అశోక్ రావు మార్కెట్ డైరెక్టర్లు కెత్తే విజేందర్, ఆకినపల్లి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆడపు విజయ, ఒగ్గోజు రజిత తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు %ు% అనుబంధ సంఘాల నాయకులు %ు% యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఐదు లక్షలు ఇస్తారా లేదా సీజ్ చేయమంటారా

## అడ్వాన్స్ 2 లక్షలు ఇవ్వాల్సిందే
## లంచం తీసుకుంటూ పట్టుబడిన రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్

అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఓ హోటల్ వ్యాపారి నుంచి ఐదు లక్షల రూపాయల లంచాన్ని డిమాండ్ చేసి అడ్వాన్ గా 2 లక్షల రూపాయలు తీసుకుంటున్న రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.అవినీతి నిరోధక శాఖ సిటీ రేంజ్ డీ.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న రవి కుమార్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని ఓ ఫుడ్ కోర్టులో అక్రమాలు ఉన్నాయని తనకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. సదరు వ్యాపారి తమకు ఫిర్యాదు చేయడంతో పాటు డిప్యూటీ కమిషనర్ చాంబర్కు వెళ్లి తన వద్ద ఉన్న రెండు లక్షల రూపాయలను అందజేశాడు.ఆ డబ్బు తీసుకున్న డిప్యూటీ కమిషనర్ ను ఈ డబ్బులు ఎందుకు తీసుకున్నారని అడిగితే సరైన సమాధానం చెప్పలేక పోయారని పేర్కొన్నారు. దీంతో అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పై గత కొంత కాలంగా ఫిర్యాదులు అందుతున్నాయని, కాని సరైన ఆధారాలు లేక పోవడంతో విచారణ జరుపుతూ వస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మొదటి నుంచి కూడా పనులు సక్రమంగా నిర్వర్తించక పోగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపించారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి.. పసుల శ్రీనివాస్

అక్షర విజేత, పరకాల/హన్మకొండ

హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారము.. వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డులో పర్యటిస్తూ, ప్రజలతో మాట్లాడుతూ.. సమాస్యలు తెలుసుసుకుంటూ.. తగు సూచనలు చేస్తున్నాడు...పరకాల పట్టణ 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పసుల శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న ఇల్లు, గోడల వద్ద ఉండొద్దని, వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల క్రింద ఉండొద్దని , విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఉండొద్దని, రోడ్ల వెంట ఉన్న కరెంటు స్తంభాలను తాకకూడదని, తడిచేతులతో స్విచ్ లు, ప్లగ్గులు ముట్టుకోకూడదని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, దుస్తుల ఆరబెట్టే తీగలకు కరెంటు వైర్లు తాకకుండా బట్టల ఆరేయాలని,తగు జాగ్రత్తలు పాటించాలని ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు పసుల శ్రీనివాస్ తెలిపినారు.



# బీసీ హక్కులపై కాంగ్రెస్ కపట ప్రేమ

**సర్వేలతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్.**
**బీసీ వర్గీకరణలో నకిలీ గణాంకాలు.**
**బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు.**
**బిజెపి రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్.**




అక్షర విజేత ఖమ్మం:

బీసీ వర్గాల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న ప్రేమ కేవలం సవతి ప్రేమ మాత్రమేనని, అది కపటంతో నిండిన మోసం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఖమ్మం జిల్లా పర్యటలో భాగంగా ఖమ్మంలో హర్షా హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై దుయ్యబట్టారు. బీసీల హక్కులను తాకట్టు పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రయోగాలు చేస్తున్న ఆలోచన అంతర్వాహినిగా సాగుతోందని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సకల జనుల సర్వేలో బీసీ జనాభా దాదాపు 55 శాతంగా ఉన్నట్టు నివేదికలు వచ్చాయని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వేలో బీసీ జనాభా తక్కువగా ఎలా నమోదవుతుందో చెప్పాలంటూ ప్రశ్నించారు. సర్వేలు నిర్వహించే యంత్రాంగం ఒకటే కాగా గణాంకాలు ఎలా మారతాయో వివరించాలని డిమాండ్ చేశారు. ఇది బీసీలను రాజకీయంగా అణచివేయాలన్న కుట్రలో భాగమని ఆయన ఆరోపించారు. 42శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీ లు నష్టపోతారని చెప్పారు. 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరగదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల వల్ల ఎంఐఎం పార్టీ కే లబ్ధి అని అన్నారు. బీసీ వర్గాల్లోని వాస్తవ గణాంకాలను తక్కువచేసి, ఇతర వర్గాలను బీసీ జాబితాలో చేర్చే కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రమాదకరమైన చర్య అని చెప్పారు. ఇటువంటి చర్యల ద్వారా బీసీల మధ్య సామాజిక విభేదాలు కలిగించే అవకాశం ఉందని, బీజేపీ పార్టీగా దీన్ని సహించబోదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పరిమితిని 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే హద్దులు దాటి మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వాడుక భాషలో ప్రేమ చూపిస్తూ, ధృతరాష్ట్రుని కౌగిలికి మాదిరిగా ఉంటోందని పేర్కొన్నారు. వారి సమస్యలపై అసలైన పరిష్కారాలు చూపించకుండా, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, సన్నె ఉదయ ప్రతాప్, తాంద్ర వినోద్ రావు, నున్న రవికుమార్, నంబూరి రామ లింగేశ్వర్ రావు, విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సంఘం అధ్యక్షులుగా జీ. నాగరాజు ఎన్నిక

## ఉపాధ్యక్షులుగా తాయారు ఎన్నిక



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తానని భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సంఘం వికారాబాద్ నూతన అధ్యక్షులు గుర్రాల నాగరాజు అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సంఘం భవనంలో భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సంఘం ఎన్నికలు జరిగాయి. అందులో అధ్యక్షులుగా గుర్రాల నాగరాజును, ఉపాధ్యక్షులుగా తాయారు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్య, కోశాధికారిగా రెహమాన్, జయరాజ్, సెక్రటరీగా జె.రాజులను ఎన్నుకున్నారు. గెలుపొందిన వారిని కార్మికులు ఘనంగా సన్మానించారు. స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తాము ముందుంటామని అన్నారు. గతంలోనూ తానే ప్రెసిడెంట్ గా ఉన్నపుడు కార్మికులకు అండగా నిలిచానని అన్నారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే వాటిని కార్మికులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధ అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి : కార్గిల్ విజయ దివస్ సందర్భంగా శనివారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని, వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు. దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు." భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నామన్నారు.పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పేయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు. ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకోని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటీకి ఒక హెచ్చరికను జారీ చేసామన్నారు. 2014 నుండి బిజెపి అధికారంలో వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి,బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు.మోదీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరు మీద ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీకి దక్కుతుందన్నారు."ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదని " ఆక్రమిత పాకిస్తాన్ ఎల్ ఓ సి ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలి

## రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపా రావు


అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

యాచారం మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రహరి పాపా రావు హాజరై మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేక పోతున్నారని ఇచ్చిన హామీలు నిలబెట్టకొక రోజుకొక మాట చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆచూకీ లేకుండా పోయింది. రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్ లు ఎక్కువ స్థానాలు గెలవాలని, అందరం సమిష్టిగా కష్టపడి ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేసి ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని అన్నారు. అనంతరం కార్గిల్ దివాస్ సందర్భంగా సైనికులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వినర్ అందెల శ్రీరాములు యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు మండలం ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఎన్నికల మండల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్, పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్ తో పాటు నాయకులు, కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.





# మెదక్ జిల్లా పోలీస్ కళాబృందం మేలుకొలుపు కార్యక్రమం



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పెద్ద శంకరంపేట్ మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు ఐ పి యస్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పై, విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థుల బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కళాబృందం మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి, పోలీస్ కళాబృందం,విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# భారత్-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం: ఒక విశ్లేషణ

2025 మే 6న భారత్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) రెండు దేశాల ఆర్థిక సంబంధాలలో చరిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. 2022 జనవరి నుంచి 14 దఫాలుగా జరిగిన చర్చల ఫలితంగా, ఈ ఒప్పందం 26 అధ్యాయాలను కవర్ చేస్తూ వస్తువులు, సేవలు, పెట్టుబడులు, మేధో సంపత్తి హక్కులను చుట్టుముట్టింది. ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు లాభదాయకమా లేక నష్టకరమా అనే విషయాన్ని అనేక కోణాల నుంచి విశ్లేషణ చేద్దాం

**ఒప్పందం యొక్క ముఖ్య అంశాలు**

ఈ ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 120 బిలియన్ డాలర్లకు, 2040 నాటికి ˇ25.5 బిలియన్లకు (సుమారు ?2.6 లక్షల కోట్లు) పెంచడానికి లక్ష్యంగా పెట్టుకుంది. భారత ఎగుమతులలో 99 శాతం సుంకం రహిత యాక్సెస్ పొందనుంది. ముఖ్యంగా కార్మికులు అధికంగా పనిచేసే రంగాలైన టెక్స్‌టైల్స్, తోలు వస్తువులు, పాదరక్షలు, ప్రాసెస్డ్ ఆహారోత్పత్తులు, మత్స్య ఉత్పత్తులకు ఊతం లభించనుంది. బ్రిటన్ నుంచి విస్కీ, కార్లు, వైద్య పరికరాల దిగుమతులపై సుంకాలు తగ్గనున్నాయి, ఉదాహరణకు, బ్రిటిష్ విస్కీపై 150 శాతం సుంకం 75 శాతానికి, 10 ఏళ్లలో 40 శాతానికి తగ్గనుంది. అదనంగా, సాంకేతిక రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం, సామాజిక భద్రతా ఒప్పందం (డీసీసీ) కూడా ఈ ఒప్పందంలో భాగం.

**భారతదేశానికి ఒనగూరే లాభాలు:**

1.ఎగుమతి విస్తరణ:

భారత రైతులు, మత్స్య పరిశ్రమ, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ)లు ఈ ఒప్పందం ద్వారా గణనీయమైన ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. పసుపు, మిరియాలు, యాలకులు, మామిడి గుజ్జు, ఊరగాయలు, రొయ్యలు, ట్యూనా వంటి ఉత్పత్తులు సుంకం రహితంగా యూకే మార్కెట్‌లోకి ప్రవేశించనున్నాయి. ఇది ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, తమిళనాడు వంటి తీరప్రాంత రాష్ట్రాలకు ప్రత్యేకంగా లాభదాయకంగా ఉంటుంది. ఈ రంగాల్లో ఎగుమతి పెరుగుదల రైతుల ఆదాయాన్ని, ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది.

2.సేవల రంగం (సర్వీస్ సెక్టార్):

భారత ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, లీగల్, మెడికల్ రంగాలకు యూకే మార్కెట్‌లో మెరుగైన అవకాశాలు లభించనున్నాయి. 60,000 మంది భారతీయ ప్రొఫెషనల్స్ (ఇంజనీర్లు, ఐటీ నిపుణులు, షెఫ్‌లు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు) యూకేలో పనిచేసేందుకు వీసా సౌలభ్యం లభించవచ్చని అంచనా. ఇది భారత సేవల రంగానికి గణనీయమైన ఊతం లభించినట్లే.

3.పెట్టుబడులు – ఉద్యోగాల లభ్యత:



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

ఈ ఒప్పందం భారతదేశంలో 6,00,000 ఉద్యోగాలను సృష్టించే పెట్టుబడులను ప్రోత్సహిస్తుందని అంచనా. బ్రిటన్ నుంచి భారత్‌లోకి, భారత్ నుంచి బ్రిటన్‌లోకి పెట్టుబడులు ప్రవహించడం ద్వారా ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

4.ఆర్థికంగా బలోపేతం:

ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. వాణిజ్య అడ్డంకుల తగ్గింపు, సుంకాల రద్దు ద్వారా భారత ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత పోటీతత్వాన్ని సాధిస్తాయి.

సంభావ్య నష్టాలు ,సవాళ్లు:

అయితే, ఈ ఒప్పందం అన్ని విధాలుగా లాభదాయకమేనా అని పరిశీలిస్తే, కొన్ని సవాళ్లు, నష్టాలు కూడా కనిపిస్తాయి.

1. దిగుమతి పోటీ:

బ్రిటిష్ విస్కీ, కార్లు, వైద్య పరికరాలపై సుంకాల తగ్గింపు భారతీయ వినియోగదారులకు చౌకగా ఉత్పత్తులను అందిస్తుంది కానీ, దేశీయ తయారీదారులకు పోటీని పెంచుతుంది. ముఖ్యంగా ఆటోమొబైల్, ఔషధ రంగాల్లో బ్రిటిష్ ఉత్పత్తులతో భారత పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో పోటీపడాల్సి ఉంటుంది. ఇది చిన్న తరహా పరిశ్రమల తయారీదారుల పై ఒత్తిడికి గురిచేసే అవకాశం ఉంది.

2.వీసా సంబంధిత అడ్డంకులు:

భారత్ ఐటీ, సేవల రంగంలో వీసా లిబరలైజేషన్‌ను గట్టిగా కోరినప్పటికీ, యూకే యొక్క కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఈ అవకాశాన్ని పరిమితం చేయవచ్చు. ఒప్పందంలో వీసా సౌలభ్యం స్పష్టమైన హామీలు లేకపోతే, భారత ప్రొఫెషనల్స్‌కు ఊహించిన స్థాయిలో ప్రయోజనం లభించకపోవచ్చు.

3.సామాజిక, రాజకీయ సవాళ్లు:

బ్రెగ్జిట్ తర్వాత యూకే ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం, రాజకీయ నిర్ణయాలు ఈ ఒప్పందం అమలును ప్రభావితం చేయవచ్చు. యూకేలో ఇమ్మిగ్రేషన్‌పై ఉన్న సున్నితమైన రాజకీయ చర్చ భారతీయ ప్రొఫెషనల్స్‌కు అవకాశాలను పరిమితం చేసే ప్రమాదం ఉంది.

4. అసమాన లాభాలు:

విశ్లేషకులు ఈ ఒప్పందం భారతదేశం కంటే యూకేకి ఎక్కువ ప్రయోజనం చేకూర్చవచ్చని వాదిస్తున్నారు. యూకే జీడీపీలో ˇ4.8 బిలియన్ల పెరుగుదల, వేతనాల్లో ˇ2.2 బిలియన్ల పెరుగుదలగా అంచనా వేశారు. భారతదేశంలో ఈ స్థాయి ఆర్థిక ప్రభావం స్పష్టంగా కనిపించడం లేదు. ఇది ఒప్పందం యొక్క సమతుల్యతపై ప్రశ్నలను లేవనెత్తుతుంది.

**విమర్శనాత్మక విశ్లేషణ**

ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక అవకాశంగా ఉన్నప్పటికీ, దీని విజయం అమలు, రాజకీయ స్థిరత్వం, దేశీయ రంగాల రక్షణపై ఆధారపడి ఉంటుంది. భారత రైతులు, (ఎంఎస్ఎం)లు, మత్స్య రంగం ఈ ఒప్పందం ద్వారా మార్కెట్ విస్తరణను సాధించవచ్చు. కానీ దేశీయ తయారీదారులపై బ్రిటిష్ దిగుమతుల ప్రభావాన్ని తగ్గించేందుకు రక్షణాత్మక చర్యలు అవసరం. అదనంగా, వీసా సౌలభ్యంపై స్పష్టత లేకపోతే, సేవల రంగంలో భారతదేశం ఊహించిన లాభాలు పరిమితం కావచ్చు.ఒప్పందం యొక్క దీర్ఘకాలిక ప్రభావం రెండు దేశాల పార్లమెంటుల ఆమోదం, ఆర్థిక వాతావరణం, రాజకీయ సహకారంపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం తన ఆర్థిక లక్ష్యాలను సాధించేందుకు, ఈ ఒప్పందాన్ని అమలు చేసేటప్పుడు స్థానిక పరిశ్రమల రక్షణ, నైపుణ్యం ఉన్న మానవ వనరుల ఎగుమతి, వాణిజ్య సమతుల్యతపై దృష్టి సారించాలి.చివరిగా... భారత్–బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతదేశానికి ఎగుమతి, పెట్టుబడి, ఉద్యోగ అవకాశాల రంగంలో గణనీయమైన లాభాలను అందిస్తుంది. అయితే, దేశీయ తయారీదారులపై పోటీ, వీసా సంబంధిత అడ్డంకులు, అసమాన లాభాల వంటి సవాళ్లను అధిగమించాల్సి ఉంది. ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప అవకాశంగా మారేందుకు, సమర్థవంతమైన అమలు, రాజకీయ సహకారం, దేశీయ పరిశ్రమల రక్షణ కీలకం. ఈ ఒప్పందం భారతదేశాన్ని అంతర్జాతీయ వాణిజ్యంలో మరింత బలమైన ఆటగాడిగా నిలబెట్ట గలుగుతుంది, ఒకవేళ సరైన సమతుల్యత సాధించగలిగితే మరింత ప్రయోజనం కలగనుంది.

# భారీ వర్షాలకు కొట్టుకుపోయిన కల్వర్ట్

**పొలాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్న రైతులు**
**పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**







అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో హనుమాన్ మందిర్ నుంచి జీలగడ్డ పోయే దారిలో భారీగా కూర్చున్న వాగు కల్వర్ట్ కొట్టుకుపోవడంతో మాదారం గ్రామానికి చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బస్సురెడ్డి పల్లి గుట్ట మీద నుండి వరద ఉధృతి అధికంగా ఉండటంతో నీరు ఎక్కువగా రావడంతో బిడ్జి కొట్టుకుపోయిందని మాదారం గ్రామానికి చెందిన రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సందర్శించి బ్రిడ్జిని మంజూరు చేసి రైతుల కష్టాలను తీరుస్తానని హామీ ఇచ్చి ప్రస్తుతం మర్చిపోయారని గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి రైతులు పొలాలకు వెళ్లే పరిస్థితి లేదనీ ,పశువులను తోలుకపోయే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. రైతులు పొలాలకు మసాలాలు తీసుకుని వెళ్లే పరిస్థితి లేదని, లేబర్ లను తీసుకుపోయి కలిసే పరిస్థితి లేదనీ ,దయచేసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ బ్రిడ్జిను సందర్శించి మైనర్ రిపేర్ చేసి రైతులకు మేలు చేస్తారని మాదారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెస్సార్ సతీమణి కి ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పిసిసి అధ్యక్షుడుమాజీ మంత్రి మెన్నేని సత్యనారాయణ రావు సతీమణి శ్రీమతిసుగుణ ఇటీవల మృతిచెందగా శనివారం హైదరాబాదులో నిర్వహించిన ద్వాదశదినకర్మలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవిసి ఘన నివాళులు అర్పించారు ఎమ్మెస్సార్ కుమారుడు రంగారావు తదితర కుటుంబ సభ్యులనుజువ్వడి కృష్ణారావు పరామర్శించారు

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుండి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం



ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందుభాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు




అక్షరవిజేత. దేవరకొండ

ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా ఎన్సిసి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ సైనికుల ధైర్యసాహసాలను కొనియాడుతూ వీర జవానులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి ఓ జి. కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి. హెచ్. లింగమయ్య, సిహెచ్ లింగారెడ్డి, డా ఎం. ప్రభాకర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

**కళాశాలస్పెషల్ ఆఫీసర్ పి.భాగ్యలక్ష్మి**

అక్షర విజేత గజ్వేల్

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు జూలై 28వ తేదీ సోమవారం రోజున నిర్వహిస్తున్నట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ పి.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో సిఇసి , ఎంపి హెచ్ డబ్ల్యు కోర్స్ ఇంగ్లీష్ మీడియంలో సీట్లు ఖాళీ ఉన్నట్టు తెలిపారు.ఆసక్తి గల విద్యార్థినిలు ఈనెల 28న కస్తూర్బా గాంధీ కళాశాలకి వచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సమాజ సేవలో బజారు బిక్షపతి

**తన చుట్టూ ఉండే సమాజానికి ఎంతో కొంత సాయం చేయాలన్నది తన ఆశయం**

**నా భవిష్యత్తు మొత్తం ప్రజాసేవకే అంకితం బజారు బిక్షపతి**





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- మానవసేవే మాధవ సేవగా భావించి సమాజ సేవకై అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి బజారు బిక్షపతి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎనిమినేడు గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన బజారు బిక్షపతి నేడు ఆ ఊరిలో ప్రతి ఒక్కరినోట గుర్తుండిపోయే సేవా కార్యక్రమాలు చేస్తూ అందరివాడు అయ్యాడు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో నరసింహ యాదమ్మలకు పుట్టిన బజారు బిక్షపతి తన చిన్నతనం నుంచే కష్టాల్లో ఉన్న తన తోటి విద్యార్థులకు, స్నేహితులకు చేయితనిస్తూ వచ్చారు. ఆర్థిక కారణాలవల్ల 10వ తరగతితోనే విద్యను ఆపివేసిన బిక్షపతి తనల మరెవ్వరు ఆర్థిక కారణాలవల్ల చదువును మధ్యలో ఆపొద్దు అని నిర్ణయించుకొని తాను కూలీ నాలీ చేసుకుంటూ సంపాదించిన డబ్బులలో 10 నుండి 20 శాతం పేద విద్యార్థులకు, వృద్ధులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఖర్చు పెట్టడం మొదలుపెట్టాడు. ఇబ్రహీంపట్నంలోని ఒక ప్రైవేటు కళాశాలలో అటెండర్ గా పనిచేస్తూ చాలీచాలని జీతంతో కుటుంబ భారాన్ని తన భుజాలపై వేసుకుని కూడా తన చుట్టూ ఉండే సమాజానికి కూడా ఏదో సేవ చేయాలని ఉద్దేశంతో మానవ సేవే మాధవ సేవగా భావించి సమాజ సేవకై అహర్నిశలు కష్టపడుతున్న బిక్షపతి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 2008 సంవత్సరం నుండి సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారు. చేసిన సేవలకు అనేక సంస్థల నుండి అవార్డులు కూడా తీసుకోవడం జరిగింది. గత 15 సంవత్సరాల నుండి చేస్తున్న బిక్షపతి సేవలు..



బజారు బిక్షపతి

వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడా లేని ఉద్దేశంతో బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేయడం, యువతను క్రీడారంగాల్లో ప్రోత్సహించేందుకు క్రీడా సామాగ్రి అందజేయడం, 108 సిబ్బందికి నీటి సహాయం, సాక్షర భారత్ ఆధ్వర్యంలో పనిచేయడం, వరద బాధితులకు ఆర్థిక సహాయం, బీసీ సంఘం తరపున జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించడం, పర్యావరణ రక్షణ కోసం మొక్కలు నాటడం, కరోనా టైంలో ప్రయాణికులకు మాస్కులు పంచడం, పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, ఆర్థిక సహాయం అందించడం మొదలగు అనేక సేవలు బిక్షపతి తన దగ్గర ఉన్నా లేకున్నా పేదలకు సహాయం అందించడంలో వెనకడుగు వేయకుండా నిరంతరం ప్రజాసేవలో ముందడుగు వేస్తూ రేపటి సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారు.

## బజారు బిక్షపతి లాంటి వ్యక్తులు ఉండడం ఆర్టీసీ సంస్థకు గర్వకారణం.



బజారు బిక్షపతి ఇబ్రహీంపట్నం డిపోలో కండక్టర్ గా గతంలో పని చేయడం జరిగిందని ఇటీవల కాలంలో కొంతమంది విద్యార్థులకు తానే స్వయంగా ఖర్చులు భరించి బస్సు పాసులు అందించడం జరిగింది. అదేవిధంగా ఎలిమినేడు గ్రామ పాఠశాలకు వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు కావాలని మమ్మల్ని సంప్రదించడం జరిగిందని ఆయన కోరిక మేరకు బస్సు సౌకర్యం కల్పించామని అన్నారు. ఇలాంటి సేవా గుణం ఉన్న వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ఇలాంటి సేవ గుణం ఉన్న వ్యక్తులు ఆర్టీసీ సంస్థలో పనిచేయడం సంస్థకు గర్వకారణంగా ఉందని అన్నారు. ఇలాంటి వ్యక్తులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తే ఇంకా పేద ప్రజలకు మంచి సహాయ కార్యక్రమాలు చేస్తూ సమాజానికి ఆదర్శ వ్యక్తిగా నిలుస్తాడని తెలిపారు.

**ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నర్సప్ప.**

## ఎన్ని కష్టాలు ఎదురైనా సమాజ సేవలో మాత్రం వెనకడుగు వేయలేదు



బజారు బిక్షపతి నాకు ఈ గ్రామానికి వచ్చినప్పటి నుంచి మంచి స్నేహితుడని, మా పాఠశాలలో ఏ కార్యక్రమం జరిగిన గ్రామంలో ముందు నుండి సహాయ సహకారాలు అందించే వ్యక్తి, ఇటీవల ఏప్రిల్ లో తన కూతురు దీక్షిత ప్రమాదవశాత్తు మరణించారు. ఆమె జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం జరిగింది. ఆర్టీసీ కండక్టర్ గా తాను ఉద్యోగం చేస్తూ సంపాదించిన దానిలోనే కుటుంబాన్ని పోషిస్తూ వచ్చిన జీతం లో 20 నుండి 30 శాతం సమాజ సేవ కోసం ఖర్చు చేయడం అది సరిపోకపోవడంతో అదనపు డ్యూటీలు (ఓటి) చేసి మరి ప్రజా సేవకు ఖర్చు పెట్టడం జరుగుతుంది ఈయన సేవలను ప్రభుత్వం గుర్తించి చేయూతనిస్తే ఇంకా భావితరాలకు సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

**ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.సుధాకర్.**

## పేద విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ ప్రశంసలు అందుకున్న వ్యక్తి బిక్షపతి.



నిరుపేద కుటుంబంలో పుట్టడం వల్ల పేద విద్యార్థులకు ఉండే కష్టనష్టాలు బాగా తెలుసు కాబట్టి పేద విద్యార్థులకు బస్సు పాసులు ఉచితంగా అందించడం, ఆర్థిక సహాయం అందించడం పుస్తకాలు పెన్నులు ఇతర వస్తు సామాగ్రి రూపంలో సహాయం చేయడం బిక్షపతి నేను పాఠశాలలో చదువుకునే రోజుల్లో నుండి చూస్తున్న బిక్షపతి అన్న విద్యార్థులకు ఏ సహాయం కావాలన్నా ముందుండి చేసేవారని ప్రజాసేవకు ఇచ్చిన సమయం సొంత ఇంటి వారికి కూడా ఇవ్వరని ఇలాంటి వ్యక్తుల గురించి ఎంత చెప్పినా తక్కువేనని విజయేందర్ తెలిపారు.

**ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి గట్టు విజయేందర్.**

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి**

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డితో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతంతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొందరు జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపించేలా చూస్తామని, స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే కంటేశ్వర్ రైల్వే కమాన్, ముబారక్ నగర్ వంటి ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు.

కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462-220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న నిజామాబాద్ నగరంలోని 167 ఇళ్ల యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు అందించామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. విష జ్వరాలు ప్రబలిన కాల్పోల్ తండాలో వెంటనే వైద్య శిబిరం నెలకొల్పి, పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలి

**మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



అక్షరవిజేత,టేక్మాల్ :
విధి నిర్వహణలో పనిచేయాలని ఎస్పీ డీ.వి శ్రీనివాస్ అన్నారు.మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్ ఎస్.పి డి.వి శ్రీనివాసరావు శనివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డును తనిఖీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బంది విధులను,నేరాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తే ప్రజలు ఎల్లవేళలా పోలీసులకు సహకారం అందిస్తారని ప్రజల మెప్పు పొందేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరాలు అదుపు చేసేందుకు ప్రజలు సహకరించాలని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు తోడ్పాటు అందించాలని కోరారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్,అల్లాదుర్గం సిఐ రేణుక, డిసిఆర్బి సి.ఐ మధుసూదన్,స్పెషల్ బ్రాంచ్ సి.ఐ సందీప్ రెడ్డి,టేక్మాల్ ఎస్సై రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు...

## జాతీయ జనతా పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్..




అక్షరవిజేత, దేవరకొండ
శనివారం భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా రిటైర్డ్ మిలటరీ జవాన్ వరికుప్పల శ్రీనివాస్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, దస్రూ నాయక్, జయరాం నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో బిజేపి రాక్షస పాలన సాగిస్తోంది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని

## కమ్యూనిస్టులంతా ఏక తాటిపైకి రావాలి

### ఆపరేషన్ కగార్ పేరిట బిజెపి ప్రభుత్వం నరమేధం




అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రాజ్యాంగ వ్యవస్థ నిర్వీర్యం కమ్యూనిస్టులు లేకుంటే కాంగ్రెస్కు అధికారమే లేదు.స్థానిక సమరంలో. అవసరమైతే ఒంటరి పోరు గ్రామ గ్రామానఎర్రజెండా. రెపరెపలాడాలి.సిపిఐ జిల్లా మహాసభల్లో కూనంనేని మహాసభల జెండా ఆవిష్కరించిన పువ్వాడ నాగేశ్వరరావు.మనుష్యులంతా ఒక్కటే అని.సమ సమాజ స్థాపన కోరుకునేది కమ్యూనిస్టులు ఒక్కరే అని. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పరమైన విధానంతో ముందుకు సాగుతుందని. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

సాంబశివరావు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలు శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని మియా జానీ నగర్ (శ్రీశ్రీ కళ్యాణ వేదిక) వద్ద పోటు ప్రసాద్, బందెల నర్సయ్య, ఏపూరి బ్రహ్మం,యార్లగడ్డ భాస్కర్ రావు, మెమోరియల్ హాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి.మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు. ఎగురవేసి,మృతవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి నివాళ్లర్పించారు.అమర వీరుల స్మారక జ్యోతిని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్లోజు అయోధ్య అందుకున్నారు.అనంతరం కూనంనేని మాట్లాడుతూ,సిపిఐఆవిర్భవించి వందేళ్లవుతోందని.రానున్న మరో వందేళ్లలో కూడా ప్రజలతో మమేకమై ఉంటుందన్నారు.ఎన్నో పోరాటాలు, త్యాగాలతో పునీతమైన ఎర్రజెండా అజరామరమని చెప్పారు. ప్రజలకోసం పేదల కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, కానీ నేడు దేశంలో ఉన్న చాలా పార్టీలు అధికారం కోసంమాత్రమే పుట్టాయని చెప్పారు. సమాజంలో కారుచీకట్లు అలుకున్న వేళ కాంతి రేఖగా ఉండేదే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరివల్ల కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం విశ్వవ్యాపితమని

ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు. కమ్యునిస్టుల అవసరం పెరుగుతోందని ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనేఉన్నారని, దోపిడీకి వ్యతిరేకంగాపురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని.సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. దేశంలో అధికారం చెలాయిస్తున్న బిజేపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బిజేపికి బుద్ధి చెప్పేందుకు ఈనెల 9న దేశవ్యాప్తం సమ్మె నిర్వహిస్తే కోట్లాది మంది రోడ్లమీదికి వచ్చి నిరసన తెలిపారని అన్నారు. 1964వ సం. తర్వాత కమ్యూనిస్టుల్లో చీలికలువచ్చాయని.ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం చేపట్టి దేశ ప్రజలకు మేల చేయవచ్చని అన్నారు. కేంద్రంలోని బిజేపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను హతమారుస్తోందని, గుడువు పెట్టి 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ నరహత్యలకు పాల్పడుతున్నారని,మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని నిలదీశారు. శాంతిచర్చలు జరపాలంటూ అనేక ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ,మావోయిస్టులే నేరుగా లేఖలు రాస్తున్నప్పటికీ ఏ మాత్రం పట్టించుకోకుండా అధికార మదంతో రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దేశంలో భయానక వాతావారణాన్ని సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీతో ఇప్పటికైనా శాంతి చర్చలు జరిపి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాల.రాజ్యం బలంగా ఉందని,మావోయిస్టు పార్టీ కూడా ఈ దిశగా ఆలోచన చేసి తమ సిద్ధాంతాల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు.సిపిఐని గెలిపించామంటూ. కొందరు ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ గత ఎన్నికల్లో సిపిఐ లేకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చేదా అని ప్రశ్నించారు.118 స్థానాల్లో కాంగ్రెస్కు కమ్యూనిస్టులు మద్దతు తెలిపారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలనిహితవు పలికారు.అది మరిచిపోయి తామే కొత్తగూడెంలో గెలిపించామని. జబ్బలు చరుచుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనాటి రాజకీయ సమీకరణాలను బట్టి అవసరమైతే ఒంటిరి పోరుకు కూడా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ త్యాగాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి గ్రామగ్రామాన ఎర్రజెండా రెపరెపలాడేందుకు ప్రతీకార్యకర్త సైనికుల్లా పనిచేయాలని. సూచించారు. ముత్యాల విశ్వనాధం.నరాటి ప్రసాద్ కల్లూరి వెంకటేశ్వరరావు మున్నా లక్ష్మీ కుమారి ఫయూం అధ్యక్ష తన జరిగనన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు. జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.

రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ ఎస్కే మౌలాన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ సలీం, ఏపి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి మునీర్,దారయ్య, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు కే సారయ్య, సరిరెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్,చంద్రా నరేంద్ర, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, కమటం వెంకటేశ్వరావు,దుర్గరాశి వెంకన్న, సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్కుమార్, గన్నెని రామకృష్ణ, అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్,శింగు నర్సింహారావు,సీతామహాలక్ష్మీ, తాటి వెంకటేశ్వర్లు, సాయిబాబు, పూర్ణచంద్రరావు, రాహుల్, హరీష్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా గడి విద్యార్థులచే ర్యాలీ....

**మత్తు పదార్థాలకు దూరంగా యువత ఉండాలి హెడ్ మాస్టర్ నునావత్ రాజు**




అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల పట్టణం లో శనివారం రోజున ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కోరుట్ల విద్యార్థులు నషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల దుర్వినియోగం,అక్రమ రవాణా అడ్డుకట్ట పట్ల సమాజంలో ,విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి మత్తు పదార్థాల దుర్వినియోగం ద్వారా వచ్చే ప్రమాదాల పట్ల జాగ్రత్త తీసుకునేందుకు సమాజంలో బాధ్యతగా వ్యవహరించేందుకు పాఠశాలలో ధ స్కూల్ ఛాలెంజ్ పోటీలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ,పోస్టర్ తయారీ,నినాదాలు,నాటిక లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, రాజ్ కుమార్, సురేఖ, ధన లక్ష్మి, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిట్టల శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియజేసిన టి ఆర్ ఆర్



అక్షర విజేత ఖమ్మం:ఃు-

స్థానిక మంచి కంటి నగర్ లోని నివాసం ఉంటున్న పిట్టల శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని తెలియజేసిన మాజీ కార్పొరేటర్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు. శనివారం నాడు 47 వ డివిజన్లో మంచి కంటి నగర్ లో నివాసం ఉంటు అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి భౌతిక గాయానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలు నిమిత్తము 10 వేల రూపాయలను ఇవ్వటం జరిగిందని తెలియజేసినారు. అతని చనిపోవడం. చాలా బాధాకరమ%శీ%. అదేవిధంగా కుటుంబానికి కుటుంబ సభ్యులందరికీ సానుభూతిని సంతాపానికి సందర్భంగా తెలియజేసిన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బి రవి, మధుసుదన్ రెడ్డి, ఎరకల నాగరాజు, మస్తాన్, ఇక్బాల్, రాజేష్,పిట్టల చరణ్, పిట్టల పూర్ణచంద్రరావు, సౌజన్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

**- ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**




అక్షర విజేత ఖమ్మం:ఃు-

మార్చి 2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శనివారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ముఖ్య కార్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్టం తో భవిష్యత్ లో పెన్షనర్ల భద్రతకు పెనుప్రమాదం పొంచి ఉందని,పెన్షనర్ల హక్కులు కాలరాస్తుందని, కనుక పెన్షనర్లు అప్రమత్తం గా ఉండాలని కోరారు.

నగదు రహిత ఆరోగ్య పథకం తక్షణం అమలుచేయాలని, బకాయిపడ్డ డి. ఆర్. సత్వరం నగదు పూర్వకంగా చెల్లించాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేసి పెన్షనుకు పరిగణించాలని, సీనియర్ సిటిజన్లు అయిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) డిమాండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.వయోవృద్ధులైన పెన్షనర్లకు దూరాభారంగా, అసౌకర్యంగాఉన్న ఖమ్మం సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణానికి మార్చాలని, వెల్నెస్ సెంటర్ కు అన్ని హంగులతో కూడిన నూతనభవనం నిర్మించాలని జిల్లా శాఖ కోరుతున్నట్లు ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ తెలిపారు. పెన్షనర్ల సమస్యల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎస్జిపిఏటి ని బలోపేతం చేసుకోవాలని వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి కోటేశ్వరరావు, విశ్రాంత మండలవిద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు లు కోరారు.సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కరాచారి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, ప్రసాదరావు, రామనాథం, గుర్రాలశ్రీనివాసరావు, ప్రకాష్, కామారపుశ్రీనివాసరావు,మధుకర్ రెడ్డి, లక్ష్మయ్య, కంచుమర్తిపుల్లయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన అదనపు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి దర్శనం కల్పించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రములు,తీర్థ ప్రసాదములు ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు అర్చక బృందం అందజేశారు.శనివారం కావడంతో దర్శనం కోసం వచ్చిన భక్తుల రద్దీ సాధారణంగా ఉంది.స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర,చక్ర పొంగలి ప్రసాదము వితరణ చేశారు. భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఆలయ పర్యవేక్షకురాలు కె.విజయ కుమారి, అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# వాటర్ ఫిల్టర్ అందజేత



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని కుస్నీ గ్రామం లో శ్రీ శ్రీ విజయరాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మొదటి పుణ్యతిథి సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శ్రేణి కుమార్ గారు తన భార్య కీర్తి శేషులు సరళ బాయి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీటి కోసం నీటి శుద్ధి పరికరం(వాటర్ ఫిల్టర్ )ను అందించడం జరిగింది అని తర్వాత ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అధ్యక్షులను సన్మానించడం జరిగింది, తరువాత పాఠశాల ఆవరణలో ట్రస్ట్ సభ్యులు మొక్కలు నాటడం జరిగింది అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భరత్ శేట్, లాల్ చంద్ జైన్, మహిపాల్ రెడ్డి అడ్వకేట్, శివరాజప్ప సౌకారి, పూజరు ప్రభు,పాఠశాల ఉపాధ్యాయులు అనిత, అశోక్, అమృత, సుప్రజ, నరేందర్, ఖాసీం అలీ, నర్సిములు, స్వీపర్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**- కార్గిల్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



అక్షర విజేత ఖమ్మం:ఃి-
సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,.జూలై 26న భారత దేశ అఖండ విజయాన్ని మననం చేసుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని అన్నారు. సైనికులు నిబద్ధత, క్రమశిక్షణ కు మారుపేరని, మనం రోజువారీ చర్యల్లో క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. సైనికుల స్ఫూర్తి యువతలో నిండి వుండాలన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఫ్రీడమ్ పార్క్ లో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎం. చంద్రశేఖర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డిసిపి రామోజీ రమేష్, వింగ్ కమాండర్ సురేంద్ర, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ బాధ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో డ్రెస్ కోడ్



అక్షరవిజేత మహబూబాబాద్
ప్రాథమిక పాఠశాల జడ్.పిహెచ్ఎస్ కంబాలపల్లిలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తక్షశిల1996-97పదవ తరగతి విద్యార్థులు రామసహాయం జయకర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యులు లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా జి ఉ ప్పలయ్య మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు.స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యాయలు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన అచ్చ ప్రశాంత్ ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భముగా పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు.వీరిని ఆదర్శంగా తీసుకొని ఇంకా కొంత మంది ముందుకు రావాలాన్నారు.తమసంస్థ ప్రభుత్వ పాఠశాల చదువే పేద పిల్లలకు సహాయం చేయడంలో తమ సంస్థ పని చేస్తుంది అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల అందరికి ఒకే డ్రెస్ కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థిని విద్యార్థులకు కూడా టీ షర్ట్స్ ఉండాలనే దృఢ సంకల్పంతో సాధ్యమైనంత వరకు అన్ని పాఠశాలలకు ఏకరూప టీ షర్ట్స్ ను అందజేయాలని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్ణయించుకుంది.దానిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ టీ షర్ట్స్ ను పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం సోహన్ బి శ్రీనివాస్ రావు,అవునూరి రవి,వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు,సతీష్ కుమార్,వీరభద్రం,మల్లారెడ్డి,తిరుపతి,ఝాన్సీ, సోమేశ్వర్,కృష్ణమూర్తియుగేందర్ రాధిక సువర్ణ శ్రీజ,కవిత విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉ దయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచతిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే.అందుకే దీన్ని అత్యంత శు భప్రదమ్తైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ అన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉ ంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ అందజేత

**మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన బొడ్డు గౌతమి బాలకృష్ణకు శనివారం రోజు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సహకారం అవుతుందని,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉ ంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్,మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,గ్రామశాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్,చిన్నబోయిని లక్ష్మణ్,ఎల్లయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ రామయ్యకు వీడ్కోలు సన్మానం



అక్షర విజేత ఖమ్మం:ఃి-
ఆర్టీసీ ఖమ్మం డిపోలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) గా పనిచేసి సమర్థవంతమైన అధికారిగా డిపో అభివృద్ధి కొరకు విశిష్టమైన సేవలందించిన రామిశెట్టి రామయ్య బదిలీపై ఖమ్మం డిపో నుండి భద్రాచలం వెళుతున్న సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ మరియు డిపో కమిటీలు ఖమ్మం డిపో లోని అసిస్టెంట్ మేనేజర్ కార్యాలయంలో శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు.ఖమ్మం డిపోను లాభాల బాటలో నడిపించుటలో అహర్నిశలూ శక్తివంచన లేకుండా శ్రమించారని,తన పనితీరుతో కార్మికుల అందరి అభిమానం పొందిన రామయ్య టీమ్ ఖమ్మం గా అందరినీ పనిలో భాగస్వామ్యం చేశారని ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులు ప్రశంసించారు.రామిశెట్టి రామయ్య పనితీరు అందరికీ ఆదర్శప్రాయమని బదిలీపై వెళుతున్న రామయ్య డిపో మేనేజర్ గా పదోన్నతితో తిరిగి ఖమ్మం డిపోకి రావాలని ఆకాంక్షిస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ మరియు డిపో కమిటీల నాయకులు,ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,కార్యదర్శి పిట్టల సుధాకర్,కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు,డిపో ఉపాధ్యక్షులు బుగ్గవిట్టి లింగమూర్తి,కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య,కోశాధికారి అయోధ్య సహాయ కార్యదర్శి సురేష్, ప్రతినిధులు దండా కృష్ణమూర్తి,రంగా శ్రీనివాసరావు,తోటకూర శ్రీనివాసరావు,ఓపిఆర్ఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జాతీయ మహాసభల ప్రతినిధిగా పగిళ్లపల్లి




అక్షర విజేత ఖమ్మం:ఃి-
అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్) జాతీయ మహాసభలకు ఆర్టీసీ రంగం నుండి ప్రతినిధిగా ఖమ్మం రీజియన్ నుండి పగిళ్లపల్లి నరసింహారావు ఎంపికయ్యారు. జూలై 29,30,31 తేదీలలో కేరళ రాజధాని తిరువనంతపురం లో జరుగనున్న జాతీయ మహాసభలలో ప్రతినిధిగా పాల్గొనుటకు గాను పగిళ్లపల్లి నరసింహారావు ఆదివారం ఉదయం ఖమ్మం నుండి బయలుదేరి వెళ్లనున్నారు.జాతీయ మహాసభలలో ప్రతినిధిగా ఎంపికైన పగిళ్లపల్లి నరసింహారావు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారిగా పనిచేస్తున్నారు.కార్మిక సమస్యల పట్ల అవగాహన కలిగిన నరసింహారావు జాతీయ మహాసభల ప్రతినిధిగా ఎంపిక కావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుండి మహాసభలకు వెళ్లనున్న ఆర్టీసీ ప్రతినిధి బృందంలో పగిళ్ళపల్లి నర్సింహారావు సభ్యులుగా ఉండి మహాసభల చర్చలలో పాల్గొంటారు. జాతీయ మహాసభలకు ప్రతినిధిగా వెళుతున్న నరసింహారావు ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ ఖమ్మం డిపో కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం వెంకటయ్య,గుగ్గిళ్ల రోశయ్య నాయకులు అయోధ్య,బుగ్గవీటి లింగమూర్తి,సరిత,ఆర్కేనాయుడు,జి.బాబు తదితరులు అభినందనలు తెలిపారు.

# రామాలయంలో వైభవంగా శ్రావణమాసంప్రత్యేక పూజలు

**సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు విల్లు అందజేత**


అక్షర విజేత, గణపురం:
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ అర్చకులు మునునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంనిర్వహించారు.అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల సరోజన ఆనందం ఎల్ఐసి దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులను విల్లు ను శ్రావణ శనివారం సందర్భంగా ఆలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాచర్ల ఆనందం గారు మాట్లాడుతూ స్వామివారికి వెండి గొడుగులను విల్లును అందజేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి,మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, బూర రాజగోపాల్, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి, పాండవుల భద్రయ్య, భక్తులు నేరెళ్ల శంకర్, కటుకూరి రాజయ్య,పాసికంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రెండవసారి మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు!

### కల్లూరి హనుమంతరావు !!




MUNNURU KAPU SANGAM TELANGANA

అక్షర విజేత, శివంపేట.
తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శివంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు ఎన్నికయ్యారు. గత ఐదారు సంవత్సరాలుగా హనుమంతరావు మున్నూరు కాపు సంఘం యొక్క అభివృద్ధి, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అనిఅందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన ప్రత్యేక దృష్టిసారించి వారి సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి కృషి చేశారు. అంతేకాకుండా నిరుపేదలకు పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. హనుమంతరావు సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమరావు, సంఘం గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు కల్లూరి హనుమంతరావును, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శనివారం వేములవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కేహెచ్ ఆర్ కు నియామక పత్రం అందజేసీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంకే సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరోసారి ఎన్నికైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాష్ట్ర సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, కమిటీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యులందరికీ హనుమంతరావు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### భారతీయ జనతా పార్టీ మర్కూక్ మండల్ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి



అక్షర విజేత గజ్వేల్:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు సత్తా చాటాలని మర్కూక్ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం రోజు మర్కూక్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశం లో సాయి రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఏజెండాగా కార్యాచరణ నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ అధిక సంఖ్యలో సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో వైఫల్యాలు హామీలు అమలు చేయకపోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామ అభివృద్ధి సహకారమైందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసిన తీరును ప్రజలకు అర్థం చేయాలన్నారు. రాబోయే ఎన్నికలలో గ్రామస్థాయి నుండి జిల్లా పరిషత్ వరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్ గుప్తా, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్ కొమురయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి కుంట సత్యం అప్పల మల్లేశం పాల మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పి. కొండల్ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిబంధనలను సరళీకరణ చేయండి

## - నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



అక్షరవిజేత,మరిపెడ :
ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో సంక్లిష్టమైన నిబంధనలతో పేదలు ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే నిబంధనలు సరలీకరించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ గారిని, సిపిఐ నాయకత్వం కలిసి ఇటీవల కురవి లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలకు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించిన రామచంద్రనాయక్ ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను, బ్యాగును అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లలో కఠిన తరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారుల గురించి వినతి పత్రాన్ని అందజేసి రెండవ విడతలో నిబంధనలను సరళీకరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మ%శీ%దికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



అక్షరవిజేత,కేసముద్రం :
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పధకంలో భాగంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆదేశాలమేరకు లబ్ధిదారునితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,బండారు దయాకర్,అల్లం వెంకన్న,కన్నె యాకయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోలేపాక నాగరాజు,తరాల సుధాకర్,బాధ్య నాయక్, బాలు నాయక్,జల్లంపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,దామరకొండ ప్రవీణ్, భూమటి పురుషోత్తం రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్, అల్లం నిరంజన్ యాదవ్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,ఎండీ నవాజ్ అహ్మద్,తోట సుధాకర్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తోట అఖిల్,పరకాల కుమార్, ఎండీ రఫీ, ఎండీ సమీర్, యశ్వంత్, ప్రభు, బల్మోహన్,విజేందర్ రెడ్డి,తోట మధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గుడాల చంద్ర శేఖర్ గుప్తకు సన్మానం



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా నియామకం అయిన గుడాల చంద్ర శేఖర్ కు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజారాం , యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సేవలు మరువలేనివని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పని చేస్తుందని, రాబోయే కాలంలో మరింత ప్రజలకు చేరువ అయ్యే విధంగా యూనియన్ కృషి చేయాలని అలాగే గజ్వేల్ నియోజకవర్గం టీజేయు అధ్యక్షుడిగా ఎన్నికైన గుడాల శేఖర్ అభినందనీయుడని పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజల కోసం, జర్నలిస్టుల కోసం పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రం,పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్,నాయకులు వెంకటేశం, గాడిపల్లి బలరాం, చల్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల తలంబ్రాలు పంపిణి చేసిన రామకోటి సంస్థ



అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులకు భద్రాచలం కళ్యాన తలంబ్రాల పంపిణికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం నాడు చేగుంట పట్టణంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద భక్తులకు భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ చేశారు రామకోటి సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్ళలేకున్నా ఆ భద్రాచల రామయ్య తలంబ్రాలు అందుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలామో అన్నారు. తలంబ్రాలు ఉచితంగా అందిస్తున్న రామకోటి రామరాజకు ఈ సందర్బంగా కృత్షతలు తెలిపారు.

# శివంపేట ప్రభుత్వ కళాశాలకు శుద్ధి జల కేంద్రం ప్రారంభం!

## నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, పి,నవీన్ గుప్త ఆధ్వర్యంలో!





అక్షర విజేత ,శివంపేట.
పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ విద్య పట్ల ఆయన ఉన్న శ్రద్ధ నక్తులే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన శివ్వంపేట జూనియర్ కళాశాలలో ఆవుల రాజిరెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణిస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధ ఆసక్తులతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల నిర్వహణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడంతో పాటు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థినీలు రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా కళాశాల భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని రాజిరెడ్డి పేర్కొనగా, అలాగే విద్యార్థినీ లకు తన సొంత నిధుల నుండి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మరుగుదొడ్లు నిర్మాణం చేస్తానని నవీన్ గుప్తా హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆవుల రాజారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా, వెంకటరామిరెడ్డి, లక్ష్మీకాంతం, మాధవరెడ్డి, కమలా పూల్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, సుధీర్ రెడ్డి, దావూద్, పుట్ట మహేందర్,షబ్బీర్ కళాశాల లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం నియోజకవర్గం లో పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి లను అందించిన తుమ్మల యుగంధర్



అక్షర విజేత ఖమ్మం:ఃౕ
నిత్యం ఖమ్మం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ సన్నిహితుల ద్వారా %ు% స్వయాన తనే ఖమ్మం పట్టణంలోని %ు% రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలోని ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొంటూ వారికి అండగా ఉంటున్న మన తుమ్మల యుగంధర్. మన తుమ్మల యుగంధర్ కి పలువురు వారి ఆరోగ్య సమస్యల గురించి చెప్పగా, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి చెప్పి పలువురికి వైద్య ఖర్చులు నిమిత్తం, మంత్రి తుమ్మల సిఫార్సు మేరకు వచ్చిన ఎల్ ఓ సి లను అల్లిపురం, ఖమ్మం కి చెందిన గుండె పుష్పలత కి 1,70,000/- బొక్కలగడ్డ కి చెందిన వేంపటి సాత్విక్ గణశ్యం కి 2,50,000/- రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామం వాసి కొత్తపల్లి అనసూర్య కి 3,50,000/- వారి యొక్క కుటుంబ సభ్యులకు మన తుమ్మల యుగంధర్ అందించినారుఅన్ని వేళల అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపినందుకు, మరియు వారి యొక్క వైద్య ఖర్చులు నిమిత్తం ఎల్ ఓ సి ఇప్పించినందుకు వారి కుటుంబ సభ్యులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కిమరియు తుమ్మల యుగంధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం రాంపూర్ గ్రామ శివారులో ఉదయం అందాదా 9:20 గంటలకు కట్టెల లోడు లారీ నెం.టీఎస్-36 టి-1116 డ్రైవర్ లారీని నిర్లక్ష్యంగా 11 కెవి లైన్ ను చూసుకోకుండా లారీని కింది నుండి నడపడంతో లారీ అధిక లోడ్ ఎక్కువ హైట్ తో ఉండడంతో కరెంటు వైర్లు కట్టెలకు తగలడంతో వర్షం కారణంగా లారీకి ఎలక్ట్రికల్ కరెంటు సప్లై కావడంతో లారీలో ఉన్న లారీ డ్రైవర్ కుడివైపు డోర్ నుండి కిందికి దూకాడని లారీ క్యాబిన్ లో ఉన్న పారకొండ రమేష్(52) ఎడమవైపు డోర్ నుండి కిందికి దిగుతుండగా కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడని, మృతుడి రమేష్ యొక్క భార్య అయిన పారకొండ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ అదునాన్ ఫైజాల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.మృతుడికి కొడుకు,కూతురు ఉన్నారు,కూలి పనితో పాటు కట్టెలు కొట్టే పని కూడా చేస్తూ ఉంటాడు.



# కాల్పోల్ గ్రామంలో పర్యటించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

## ...డెంగ్యూ, జ్వరం సోకిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని
మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ప్రజలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నరాని విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శనివారం రోజు డెంగ్యూ జ్వరం సోకిన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాల్పోల్ గ్రామంలో వాడ వాడ, ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ సోకిన బాధితులను పరామర్శిస్తూ, నేనున్నానంటూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే జలుబు, సాధారణ జ్వరం,మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి రోజు రోజువారి దినచర్యలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే కాలానుగుణంగా వ్యాధులు నుండి తప్పించుకోవచ్చని అన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో రోడ్ల పైన మురుకు నీరు నిలుస్తుందని, దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు సీజన్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. దోమలు రాకుండా ఇండ్లలోని మంచినీటి తొట్టెలలో మీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈగలు దోమలు ముసరకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కాల్పోల్ గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది పని



చేస్తున్నారని అన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే డాక్టర్ల సలహా తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి బారినపడిన బాధితులకు కొన్ని జాగ్రత్తలు ఎమ్మెల్యే సూచించారు. ఈ పర్యటనలో డి ఎం హెచ్ ఓ రాజశ్రీ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాథోడ్,మోపాల్ మండల ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ప్రతాప్ నాయక్, బార్మాల్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టె%శీ%కటి గ్రామంలో వ్యవసాయ అధికారి నాగం కృష్ణ రైతులతో మాట్లాడుతూ...ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పాటించాల్సిన పలు సూచిస్తూ.వివిధ పంటలతో పాటు మురుగునీటి నిల్వని అరికట్టడం పురుగుమందుల పిచికారి వంటి వ్యవసాయ పనులపై క్రింది సూచనలు చేశారు..వరి ఆరుతడి పంటలు అయినటువంటి పత్తి మొక్కజొన్న కంది వేరే ఇతర పంటలలో ప్రస్తుతం పై పాటుగా వేసుకునే నత్రజని కానీ డిఏపి కానీ ఇతర ఎరువులను నిలుపుదల చేసి వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని సూచించారు. అలాగే వరి..ఆరుతడి పంటలలో భారీ వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న పంట పొలాల్లో తక్షణమే నీటి కాలువలు ఏర్పాటు చేసుకొని పూర్తిగా నీటిని తీసివేయాలి..వర్షం తగ్గిన తర్వాత ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19.19.19 లేదా 13. 0.45 ఒక ఎకరానికి 200 లీటర్ల నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.. కంది పంటలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంటుంది కాబట్టి రెండు గ్రాముల మెటల్ ఆక్సిల్ మందును లీటరు నీటికి కలుపుకొని నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.. పతి పంటలో నేల ద్వారా వ్యాప్తి చెందే తెగులను నివారించుటకు మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలుపుకొని నేల బాగా తడిచేలా వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని అన్నారు..రైతులందరూ పైన సూచించినటువంటి జాగ్రత్తలను పాటించి తమ యొక్క పంటలను రక్షించుకోవాలనిహొతెలిపారు

# ఈ గ్రామం...బురద రోడ్డులోనే ప్రయాణం....

## ప్రభుత్వాలు మారిన, ఎమ్మెల్యేలు మారిన.. మారని రోడ్డు పరిస్థితి అత్యవసర పరిస్థితి ఏర్పడిన బురద లోంచి నడవాల్సిం



అక్షర విజేత బిచ్కుంద
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామం నుండి వాడి గ్రామానికి వెళ్లే రోడ్డు వర్షానికి పూర్తిగా బురద మయంగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే లింబూరు నుండి వాడి గ్రామానికి మూడు కిలోమీటర్ల వరకు బురద రోడ్డులో నడుచుకుంటూ వెళ్లాల్సిందే. ఎన్నో ఏళ్ల నుండి ఎన్నో రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు బీటీ రోడ్డు వేయిస్తామని హామీలు ఇచ్చారు కానీ గెలిచిన పార్టీ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం బురద నీటితో నిండి ఉండడంతో వాహన రాకపోకలు సాగవని, అత్యవసర పరిస్థితి ఉన్న బురదలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మూడుసార్లు గెలిచిన రోడ్డు వేయిస్తా అని చెప్పి వేయలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఎన్నికల సమయంలో రోడ్డు వేస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు తమ గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. ఎన్ని పార్టీలు మారినా, ఎమ్మెల్యేలు మారిన తమ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉందన్నారు. పిల్లలు పాఠశాల వెళ్లడానికి, రోగులు ఆసుపత్రికి వెళ్లడానికి, బురద రోడ్డుతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, ఉన్నత అధికారులు స్పందించి తమరు ఊరికి నూతన రోడ్డు వేసేల చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రినీ తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి శరత్!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వైద్యాధికారి, సిబ్బంది హాజరు రిజిస్టార్లను, దవఖాన రికార్డులను పరిశీలించారు. దవాఖానకు రోజువారీగా పేషెంట్లు ఎంతమంది వస్తున్నారనీ స్థానిక వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, మందుల నిల్వ గదిని తనిఖీ చేసి కాలం చెల్లిన మందులపై అక్కడ ఉండటంపై స్థానిక వైద్యాధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆకస్మిక సందర్శనలో మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ వో సృజన స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల అదుపులో ప్రముఖ పత్రికా విలేఖరి


అక్షర విజేత ఖమ్మం:ట
ఖమ్మం నగరంలో ఓ విలేఖరిని సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఓ ప్రముఖ పత్రికకు ఖమ్మంలో విలేకరిగా పనిచేస్తున్న అతనిపై నమోదైన రెండు సైబర్ క్రైం కేసుల్లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఇతను పాల్పడిన సైబర్ నేరాలకు సంబంధించి సహకరించిన మరికొందరు విలేకరులపైనా పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు. బహుషా వీళ్లను కూడా అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన మరో నేర ఘటనలోనూ ఇతని పాత్ర ఉన్నట్లు పోలీసులకు సమాచారం ఉంది. అయితే ఈ ఉదంతంలో బాధితుని నుంచి ఫిర్యాదు లేని కారణంగా పోలీసులు చట్టప్రకారం ఇతనిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్య తీసుకోలేదంటున్నారు.ఇదిలా ఉండగా ఖమ్మం నగంలోని మరికొందరు ప్రముఖ జర్నలిస్టులు సైతం ఖమ్మం పోలీసుల నిఘాలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నగరంలోని పలువురు ప్రముఖులను, డాక్టర్లను, కొందరు సబ్ రిజిస్ట్రార్లను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రచారంలో గల ఆయా జర్నలిస్టుల నిత్య కదలికలపైనా ఖమ్మం పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. బాధితుల నుంచి ఫిర్యాదుకోసం ఎదురు చూస్తున్నామని, ఫిర్యాదు అందితే చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని ఖమ్మం పోలీసు వర్గాలు ఈ సందర్భంగా చెప్పడం గమనార్హం.

# ఆలయాల్లో శ్రావణ శనివారం.. సందడే.. సందడి... మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు....



అక్షర విజేత:రఘునాథపల్లి:
సకల శుభాల శ్రావణ శనివారం మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేయడంతో సందడి సందడి నెలకొంది... మండల కేంద్రమైన రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అర్చన పూజ కార్యక్రమాలు చేశారు ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ... హనుమాన్ చాలీసా తోప్రత్యేక అర్చన చేయడం జరిగిందని భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు చింతకింది కృష్ణమూర్తి, దేవర రమేష్. మర్కాల మహేందర్ రెడ్డి... మరాటి శ్రీశైలం, ఇమ్మడిశెట్టి సంపత్ ,మల్కాపురం శ్రీకాంత్ గౌడ్ దంపతులు,కూరెళ్ల వేద కుమార్, బిల్ది శ్రీనివాస్, తదితరు పాల్గొన్నారు.

# కొండగట్టులో ప్రారంభమైన శ్రావణ సప్తహ ఉత్సములు



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పవిత్రమైన శ్రావణమాసమును పురస్కరించుకొని మొదటి రోజు శుక్రవారం శ్రావణ సప్తహ ఉత్సములు ఘనంగా ప్రారంభం అయ్యాయి,వేద పండితులు అర్చకులు ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం ఉత్సవమూర్తులకు ఫల పంచామృత అభిషేకం సహస్రనామార్చన పట్టు వస్త్రాలంకరణ అమ్మవారి సన్నిధిలో రుద్రాభిషేకం అమ్మవారి అభిషేకము కుంకుమార్చన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉదయం పూట అభిషేకము సహస్రనామార్చన.సాయంకాలం వివిధ రకముల వాహనములపైన స్వామి వారు సేవపై విహరిస్తారు ఉత్సవములు జూలై 25వ తేదీ శుక్రవారం నుండి 31వ తేదీ గురువారం వరకు 7 రోజులపాటు జరుగుతాయని తెలిపారు.ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ వేద పండితులు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



అక్షరవిజేత మహబూబాబాద్

హెల్త్,ఎడ్యుకేషన్,న్యూట్రిషన్,సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని,వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.కేజీబీవీ,తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని,సూచించారు.తరగతి గదులు,డైనింగ్ హాల్,మరుగుదొడ్లు,తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు,ఆరోగ్య,మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు.భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని తెలిపారు.పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,సంబంధిత విద్యా సంస్థల సిబ్బంది ఉన్నారు.

# బాధితురాలికి ఎల్ ఓ సి చెక్కు అందజేత ! నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి !!



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండలం కేంద్రానికి చెందిన పిట్ల రాధిక అనారోగ్యంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి సహా నిధి నుంచి వచ్చిన 1,10, 000/- ఒక లక్ష పదివేల రూపాయలు విలువ చేసే ఎల్ ఓ సి చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్ శివ్వంపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం

- ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలి
- పెండ్లిలు శుభకార్యాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించి స్టీల్ వాడండి
- 50 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ
- బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మహా లక్ష్మి గార్డెన్ లో నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు,స్టీల్ బ్యాంక్ సామాగ్రి , కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ కొత్తగా పుట్టిన వారు పెళ్లి అయి వచ్చిన వారికి కూడా ఇవ్వలేదన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం లో చిగురుమామిడి మండలంలో రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు అప్లై చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నమన్నారు. ఇప్పటివరకు మండలంలో 1727 కొత్త రేషన్ కార్డులు మంజూరు,కొత్తగా 3988 మంది రేషన్ కార్డులో పేర్లు నమోదు చేసుకున్నారన్నారు.గత ప్రభుత్వంలో ముల్కనూర్ లో 284 డబుల్ బెడ్ రూం లు నిర్మించారనీ తెలిపారు. కానీ ఇప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి ఇబ్బంది ఉంటే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు వరకు రుణం ఇస్తున్నారు. 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు.వడ్డీలేని రుణాలు కోటి 26 లక్షల 63 వేలు రూపాయలు చెక్కులు అందిస్తున్నామన్నారు. 50 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేశారు.చిగురుమామిడి మండలంలో 46 హోటల్ లు ఉన్నాయనీ వారికి 100 చొప్పున గ్లాస్ లు అందించానన్నారు.ఈ మండలంలో ఇప్పటికీ 20 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున త్వరలో 17 యూనిట్లు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తానన్నారు. పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని కోరారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మన ఆరోగ్యాలను కాపాడుకోవడానికి స్టీల్ సామాగ్రి వాడాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ భవిష్యత్ లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు స్టీల్ బ్యాంక్ వాడేలా హోటల్ లలో చూడాలి అధికారులు చర్యలు తీసుకోవాలనీ కోరారు.ప్రతి ఇంట్లో కరివేపాకు , నిమ్మ , జామ, మునగ చెట్లు నాటాలన్నారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని,మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామన్నారు. అనంతరం మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ ,లక్ష్మి కిరణ్ , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు

# అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగు

### వరి పొలంలో నాట్లు వేసిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

అక్షరవిజేత, మరిపెడ:

అన్నదాత బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని బలంగా నమ్మే ప్రభుత్వం మాది. అందుకే రైతు కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా నిరంతరం కృషి చేస్తున్నాం' ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.అనేక అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు హాజరయ్యేందుకు మరిపెడ మండలంలో విస్తృతంగా పర్యటించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఉల్లెపల్లి గ్రామ సమీపంలో వరినాట్లు వేస్తున్న మహిళలను చూసి తన కాన్వాయ్ ని ఆపారు. నాటు వేస్తున్న మహిళలను ఆప్యాయంగా పలకరించారు. అంతలోనే తన పాయింట్ పైకి మలుచుకొని.. టక్కున బురద పొలంలోకి దిగారు. పాటలు పాడుతున్న మహిళలతో కలిసి నాటు వేసి అందరిని ఆశ్చర్యపరిచారు.ఈ.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ చదివేంత వరకు ప్రతి వ్యవసాయ పని చేసానని గతాన్ని గుర్తుచేసుకున్నారు.అన్నదాత బాగుంటే అంతా



బాగుంటుందని.., అందుకే మన రాష్ట్రప్రభుత్వం రైతుసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.రైతుల వద్ద, నాట్లువేస్తున్న మహిళల వద్ద సెలవు తీసుకుని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముందుకు సాగిపోయారు.

# యూరియా నిల్వలను తనిఖీ చేసిన.. ఏవో సాయి శివ

అక్షర విజేత ఎర్రుపాలెం:

మండలంలో యూరియా కొరత లేనందున రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఏవో సాయి శివ తెలిపారు.శనివారం ఎర్రుపాలెం మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సొసైటీలలోని యూరియా నిలవలను స్థానిక ఎస్సై రమేష్ కుమార్, ఎ వో సాయి శివ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.ఏవో మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం 156.78 మెట్రో టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులకు సమృద్ధిగా యూరియాను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని దానికి రైతులెవరు ఆందోళన చందన చందాల్సిన అవసరం లేదన్నారు. గత రెండు సంవత్సరాలలో మన మండలంలో ఉపయోగించిన యూరియాని దృష్టిలో ఉంచుకొని మనకు జిల్లా నుంచే కేటాయించడం జరుగుతుందన్నారు.రైతులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున సొసైటీలు ఉ




దయం 6 గంటలకల్లా ఓపెన్ చేసి ఉంచాలని లేనిచో ఒకేసారి గుమ్మిగూడి ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతాయని ఎస్సై తెలిపారు.

# బిఆర్ఎస్ రైతులను తప్పుదోవ పట్టేలా వ్యవహరిస్తుంది

అక్షర విజేత మహేశ్వరం

ప్రజా ప్రభుత్వం ప్రజలల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని, రైతులకు సరిపడా యూరియా అందిస్తుంది. కావలసినంతా కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రం తో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం చూస్తుందని పాండురంగా రెడ్డి, వెల్లడించారు కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాద్యమాలలో, సోషల్ మిడియాలో విష ప్రచారం చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి,మాట్లాడుతూ,,,ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహరిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం



ఇంచార్జ్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని తెలిపారు.ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు.రైతులకు తగినంత యూరియా ఉందన్నారు..రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి, తెలిపారు ,

# తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని వెంటనే నియమించాలి ఎస్ఎఫ్ఐ

### తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలలకు పక్క భవనాలు నిర్మించాలి దామెర కిరణ్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు



అక్షర విజేత, హనుమకొండ

తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ అన్నారు. శనివారం రోజున హన్మకొండ నగరం రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మీ దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్నటువంటి ఎన్నిమిది వేల కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు. సంక్షేమ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు మెస్సు కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు సొంత భవనలు లేకపోవడంతో అద్దె భవనల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారూ అలాగే ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలను కల్పించాలీ వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి నియమించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ బిరెడ్డి జస్వంత్ జిల్లా సహాయ కార్యదర్శులు అనూష పరిమళ బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ రేవంత్ చెన్నూరి సాయికుమార్ ఎండి ఇస్మాయిల్ సాల్మన్ రాజ్ అజయ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ లెవల్ కాంప్లెక్స్ మీటింగ్



అక్షర విజేత వాజేడు
వాజేడు మండలం నాగారం గ్రామంలో కాంప్లెక్స్ లో ప్రైమరీ లెవెల్ కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి టీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయం ఏర్పాటు చేసి పిల్లల పఠన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని,నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని సూచించారు.పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఆధారిత బోధనా కొనసాగించాలని సూచించారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఎచ్.ఎం. ఆనందరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఉపాధ్యాయులు వారి వృత్తి బోధన,నైపుణ్యాల అభివృద్ధికి ఈ శిక్షణ సహాయపడుతుందని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొట్టెం సునీత,ఉండం రాంబాబు,పేరే జానకరావు,గొంది కౌసల్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఆదిపట్ల మున్సిపాలిటీ ఆదిభట్ల గ్రామంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో కంటమహేశ్వరుని బోనాలు పండగ రంగ రంగ వైభవంగా పోతురాజుల విన్యాసాలు, డప్పుల సవ్వడితో వందలాది భక్తులతో ఊరేగింపుగా శ్రీశ్రీ కంఠమహేశ్వరుని బోనాలు సమర్పించడం జరిగింది. గౌడ కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈ శేఖర్ గౌడ్ మాజీ కోఆప్షన్ పల్లె గోపాల్ గౌడ్, సాయిబాబా, పల్లె రజనీకాంత్, పల్లె శ్రీకాంత్, పల్లె పెద్ద శ్రీనన్న, రఘువీర్, పల్లె నరేందర్, పాండురంగారెడ్డి, కోరే జంగయ్య కలమ్మ, పల్లె సతీష్ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి పత్యా నాయక్



అక్షర విజేత మహేశ్వరం
ఇటీవల రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని,తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మన ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు, గిరిజన రాష్ట్ర నాయకులు డా. పత్య నాయక్ విజ్ఞప్తి చేశారు.ప్రజలు తక్కువ ప్రాంతాల నుంచి పర్యవేక్షణలో ఉండి,ఎలాంటి విపత్తులు ఎదురైతే అధికారులు లేదా స్థానిక నాయకులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు."ప్రజల రక్షణకే ప్రాధాన్యం.ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు సూచనలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.నీటిలో ఉండే వంతెనలు,కట్టలు దాటవద్దు.జలపాతాలు,వాగులు,నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దు ఎలక్ట్రిక్ పోల్‌లు,వైర్లను తాకవద్దు.బట్టలు అరేసే ఇనుప వైర్లను,పురాతన భవనాలకు దగ్గరగా ఉండవద్దు.చేపల వేటకు వెళ్ళవద్దు.తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.అందరూ అప్రమత్తంగా ఉండగలరు.

# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



అక్షర విజేత ఇల్లంతకుంట:
మండలంలోని రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.మాడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చోరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే పేదరికం తగ్గిపోతుందని బలంగా విశ్వసిస్తూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు.ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు.కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసరమైన 1.5 హెచ్.పి మోటర్ , ఇతర అవసరాలకు, మరమ్మతులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.
అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంతకుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తాసిల్దార్ ,ఎంపీడీవో, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీ పుట్నూరి రమణారెడ్డి ,టీపీసీసీ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,మనకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి ,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్, కడగండ్ల తిరుపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తక్షణమే స్పందించాలి.. మడికొండ బ్రదర్స్






అక్షర విజేత, పరకాల/ హనుమకొండ
పరకాల పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్లో , ఆర్టీసీ డిపో సమీపంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహం వద్ద నడిరోడ్డు మధ్యలో పెద్దగా గుంతలు ఏర్పడి వర్షపు నీళ్లు నిలిచి గుంతలు కనిపించక పోవడంతో బస్సులు, లారీలు, కార్లు మరియు ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి, ఆక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి మున్సిపల్ , పోలీస్ శాఖకు సంబందించిన అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డు మధ్యలో ఎర్పడిన గుంతలు కూడిపించగలరని పరకాల ప్రాంత ప్రజల పక్షాన సంబందింత అధికారులను కోరుచున్నాము అని మడికొండ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు.

# జీవో 49 శాశ్వత రద్దుకే పోరాటం కొనసాగాలి సిపిఎం




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలో శనివారం జరిగిన సిపిఎం జిల్లా సమావేశంలో నేత భూపాల్ మాట్లాడుతూ 3 లక్షల 65వేల ఎకరాల పైగా భూములను ప్రభావితం చేసే జీవో 49ను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేయడాన్ని హర్షించారు. అయితే, జీవో 49ను పూర్తిగా రద్దు చేసేంత వరకు పోరాటం మునుపటిలాగే కొనసాగాలని, జూలై 28న కలెక్టరేట్ వద్ద జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభంచిన మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ సర్దార్ బస్తీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉత్సాహంగా ముగ్గు వేసుకొనగా శనివారం ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎల్పుల రాజేందర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ వారికి త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. నిధుల విడుదలపై లబ్ధిదారుల ఆందోళనలు వద్దని, త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకంతో పేదలకు స్వంత గృహ కల నెరవేరనుంది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి కలెక్టర్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో కలెక్టర్ వేంకటేశ్ దోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఇన్స్పెక్షన్ టీచర్ల హాజరు, మిడ్డే మీల్ నాణ్యత తదితరాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, శుభ్రత, అవసరమైన సదుపాయాల మెరుగుదలపై ముఖ్య సూచనలు చేశారు. విద్యా రంగంలో నాణ్యత, పారదర్శకత పెంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తాం**
**- మంత్రి దామోదర రాజనర్సింహ**



అక్షర విజేత,అందోల్, మునిపల్లి :-
మునిపల్లి మండలంలోని కంకోల్ నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం కంకోల్ గ్రామానికి చెందిన ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశమయ్యారు. కంకోల్ లో కూరగాయల మార్కెట్ పశువుల సంత ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. కంకోల్ గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అబివృద్ధి కమిటీల పేరిట చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- రాజ్యాంగంలోని ఏ ఐ.పి.సి సెక్షన్ ప్రకారం గ్రామకమిటీలు శిక్షలు విధిస్తున్నారుజిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి రాణి**

**-వి .డి. సి లుచట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టారీత్యా చర్యలతో పాటు పాస్ పోర్ట్ లు, ఆస్తులు సీజ్ చేస్తాం: సీపీ సాయిచైతన్య**




అక్షరవిజేత, ఏర్గట్ల :
ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వచ్చిన జిల్లా జడ్జి శ్రీమతి జివిఎన్ భారతి ,జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం రాజ్యాంగం చట్టం ఉండగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామాల్లో వీడిసిల అరాచకం రాచరిక పోకడలు ఎక్కువ అవుతున్నాయని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టబద్ధం కావని కమిటీలు ఏర్పాటు చేసుకుని వి.డి .సి లు చెప్పింది వినకపోతే శిక్షలు వేయడం జరిమానాలు విధించడం రాజ్యాంగం ఇచ్చిన చట్టాలను వీడిసిలు తమ చేతిలోకి తీసుకొని ఆరాచకానికి పాల్పడుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే చట్టపరంగా చర్యలు ఏ విధంగా ఉంటాయో చవిచూస్తారని హెచ్చరించారు. గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీలు కాకుండా ఇంకా ఏమైనా జరిమాన. విధించే కమిటీలు ,శిక్ష కమిటీలు ఉన్నాయా అని జడ్జి కార్యక్రమానికి హాజరైన వారిని అడిగారు ..ఈ దేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ను ఇచ్చిందని దేశంలో ప్రతి ఒక్కరు సమానమేనని అటువంటి సేచ్ఛ ఇచ్చిన రాజ్యాంగం చట్టం ముందర గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టపరిది దాటకుండా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలను పీడిస్తే తమ మాట వినకపోతే జరిమానాలు శిక్షలు విధిస్తే కమిటీ సభ్యులు కటకటాల పాలవుతారని ఆమె అన్నార తమకు లాలించడం పాలించడం తెలుసునని అతిగా చేస్తే సాక్షాధారం లభిస్తే శ్రీకృష్ణజన్మస్థానానికి (జైలు)పంపడం కూడా తెలుసునని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీలు ఆరాచకాలు ,రాజరికం పద్ధతులు మార్చుకోవాలని సూచించారు కార్యక్రమానికి హాజరైన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ తమ మాట్లాడిన మాటలను తమ ఇంటి వద్ద ఇంటి వద్ద మహిళలు విచారణ చేపట్టాలని ఆమె అన్నారు.జిల్లా సిపి సాయి చైతన్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కమిటీ పేరట చట్టాన్ని చేతిలోకి తీసుకొని హిట్లర్ లాగా ప్రవర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని వారికి కాకుండా వారి కుటుంబ సభ్యులలో పాస్పోర్టులు రాకుండా చర్యలు తీసుకుంటామని కొత్త చట్ట ప్రకారం ఆస్తులు కూడా జప్తు చేస్తామని సిపి హెచ్చరించారు. రాష్ట్రంలో ఆర్మూర్ డివిజన్ అంటే పసుపు పంటతో మంచి పంటలు పండించే అభివృద్ధి చెందిన ప్రాంతమని ఇది ఇక్కడ మహిళలు చాలా కష్టపడతారని కానీ గ్రామ అభివృద్ధి కమిటీలు మాత్రం తామే శాసనం లాగా ప్రవర్తిస్తూ గ్రామంలో చిన్నచిన్న వ్యాపారాలకు టెండర్లు వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని విడిసి అంటే సేవా కార్యక్రమం చేయాలని కానీ వీడిసి ముసుగులో గ్రామలో భయభ్రాంతులను గురి చేయొద్దని ముఖ్యంగా ఆడవాళ్ళను గౌరవించాలని కులం మతం కాకుండా అందరూ సమానమేనని మహిళలను దేవాలయంలోకి అనుమతించకూడదని శ్రీరాములవారు ఏమైనా చెప్పాడా అని ప్రశ్నించారు దేశంలో రాజ్యాంగం కంటే గొప్పది ఏది లేదని రాజ్యాంగాన్ని లోబడి అందరు ఉండాలని, రాజ్యాంగం చట్టం పరిధి దాటి ఎక్కువ తక్కువ అని గ్రామల్లో తమ మాట వినని వారిని ఇబ్బందికి గురి చట్టం తన పని తాను చేసుకు పోతుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ఉండాలని అందరు సమానంగా ఉండాలని సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి వెంకట్ షేక్ హుస్సేన్ బంగారు సాయి పలువురు అడ్వకేట్లు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర, మోటార్ వెహికల్ జిల్లా అధికారి వివేక్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పోతారం గ్రామములో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



అక్షర విజేత మల్యాల కొండగట్టు
మల్యాల మండలం పోతారం గ్రామములో పల్లె పల్లె కు కాంగ్రెస్ జెండా పండగ బాగంగా శనివారం కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకొరకు కృషిచేయాల్సిందిగా కోరారు.కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్ నులుగొండ సురేష్,కోరే గంగయ్య,కంటే అరుణ్ , అడ్వకేట్ ప్రతిప్,గంగాధర్,బండి రవి గౌడ్,శేఖర్ గౌడ్, రాజారాం రాజిరెడ్డి,విరమల్లు గౌడ్,శ్రీనివాస్ గౌడ్ కిషన్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాపకు సంబంధించిన వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి: ఎస్పై మోహన్ రెడ్డి



అక్షర విజేత బిచ్కుంద
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పెద్ద దేవాడ బ్రిడ్జి సమీపంలో ఈనెల 17/07/2025 వ పసిపాపను గుర్తుతెలియని వ్యక్తులు వదిలిపెట్టి వెళ్ళినారు. ఆ పాపకు సంబంధించిన తల్లిదండ్రుల వివరాలు ఎవరికైనా తెలిస్తే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, సమాచారం తెలియజేసిన వారికి తగిన బహుమతి పోలీసు శాఖ నుండి ఇవ్వబడుతుందని తెలిపారు. కావున పసి పాపను దృష్టిలో ఉంచుకొని మానవత్వంతో పాపకు సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే 8712686176, 8712686175 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని పేర్కొన్నారు.

# సర్కార్ బడుల్లో చదవండి..సైకిల్ ను బహుమతిగా ఇస్తా

**హుస్నాబాద్ లో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తాం**

**త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే పిల్లలకు 'మోదీ కిట్స్' అందిస్తా**

**హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయం**

**నియోజకవర్గ అభివృద్ధికి పొన్నం నేను కలిసి పని చేస్తాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**





అక్షర విజేత: హుస్నాబాద్
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్పూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందిరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్'ఇవ్వబోతున్ననన్నారు ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. "ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి"అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా బండి సంజయ్ కుమార్ కు విద్యార్థులు, స్థానిక నాయకులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. పలువురు విద్యార్థులు బండి సంజయ్ కు ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలపడంతోపాటు రాఖీ కట్టారు.ఈ సైకిల్ "మోదీ గిఫ్ట్". ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు ఏదో ఒక మంచి పని చేయాలంటూ ప్రధాని మోదీ సూచన చేసిన మేరకు, వారి స్పూర్తితోనే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. నాకు పిల్లలకు సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన రావడానికి కారణాలున్నాయి. నిర్మల్ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ చెట్టుకింద కూలీలు కూర్చున్నరు. వాళ్ల దగ్గరకు పోతే 'రాజకీయ నాయకులు ఓట్ల కోసమే వస్తారు. ఆ తరువాత రారు"అని బదులిచ్చారు. నేను ఓట్ల కోసం రాలేదు... మీ సమస్యలు తెలుసుకునేదుకు ఇక్కడికి వచ్చాను"అని అనడంతో "మా సంగతి తరువాత అక్కడున్న పూరిగుడెసె చూడండి. అందులో ఒక పిచ్చోడు ఉన్నడు. ముసలామె ఉంది. వాళ్లు కష్టాల్లో ఉన్నారు"అని అక్కడున్న కూలీలు చెప్పడంతో ఆ గుడెసె వద్దకు పోయి ఆ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న. ఆ ఇంట్లో ఉన్న పిల్లవాడి పేరు రాంచరణ్. వాస్తవానికి అతను పిచ్చోడు కాదు. అతను స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేదు. ఫ్రెండ్స్ అంతా స్కూల్ కు సైకిల్ మీద పోతున్నారట. సైకిలిస్తే స్కూల్ కు పోతానన్నడు. వెంటనే అతనికి సైకిల్ ఇప్పించిన. రెండు, మూడేళ్లు స్కూల్ కు వెళ్లిన రాంచరణ్ మళ్లీ ఈ మధ్యనే పరిస్థితి బాగోలేదని స్కూల్ మానేశారని విన్నా.. అందుకే వెంటనే మా నాయకులను పంపి వాళ్ల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కోరిన. వాస్తవానికి రాంచరణ్ కు సైకిల్ ఇచ్చిన తరువాత అతని కళ్లల్లో ఆనందం చూసిన తరువాత ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు ఇప్పించాలనే ఆలోచన వచ్చింది. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ప్రతిపాదనతో ఆచరణ రూపంలో పెట్టానన్నారు.విద్యార్థులకు మొట్టమొదటి ఆస్తి సైకిల్. ఆ ఆస్తిని నేను మీకు అందజేస్తున్నా. ఈ సందర్భంగా అందరికీ చెబుతున్నా. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి. ఇకపై వచ్చే ఏడాది కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తా. నేను ఎంపీగా ఉన్నంత కాలం టెన్త్ చదువుకునే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తా. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనం. టీచర్ నుండి అనేక ఉద్యోగాలు చేస్తూ కలెక్టర్ గా ఎదిగిన హైమావతి పడిన కష్టం మనకు ఆదర్శం. కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపికైన సిద్దిపేట అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి. చదువుకోసం అంబేద్కర్ పడ్డ కష్టాలు, అవమానాలు అన్నీ ఇన్నీ కావు. వాటిని అధిగమిస్తూ ఏ స్థాయికి ఎదిగారు తెలుసుకోండి. ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి దేశ తలరాతను మార్చిన విషయాన్ని తెలుసుకోండి. వారి స్పూర్తితో ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి. అట్లాగే ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు సమాజానికి సాయం చేయాలన్నారు.విద్యా రంగ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఎంతో క్రుషి చేస్తోందనీ. అందులో భాగంగా యూపీఏ హయాంలో 2014- 15 బడ్జెట్‌లో విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728హొకోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే 1 లక్షా 28 వేల 650హొకోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8హొలక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధం చేసుకోవచ్చు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ తన నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను నిషేధించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో 'స్టీల్ బ్యాంక్" ను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. మొన్న ఢిల్లీకి మంత్రి పొన్నం నా వద్దకు వచ్చి నవోదయ స్కూల్ ను మంజూరు చేయాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో నవోదయ స్కూల్ మంజూరు చేస్తాం. అట్లాగే ఇద్దరం కలిసి ఈ నియోజకవర్గంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు క్రుషి చేస్తాం. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తూ మమ్ముల్ని గెలిపించిన హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ అభివ్రుద్ధికి క్రుషి చేస్తా. అతి త్వరలో నర్సరీ నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇవ్వబోతున్నా. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి క్రుషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తా. నేను ర్యాంకులకు వ్యతిరేకం. నేను కూడా పేదరికంలో పుట్టిన. శిశు మందిర్ లో చదువుకున్నా. సైకిల్ కొనే స్తోమత లేదు. కిరాయికి తీసుకుని సైకిల్ కొనేవాడిని. ఆ బాధ మీకు ఉండకూడదనే ఉద్దేశంతో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు అందించిన సీఎస్సార్ ఫండ్స్ తో ఈ సైకిళ్లను కొని టెన్త్ చదువుకునే విద్యార్థులకు అందజేస్తున్నా. బాగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు

printed,published and owned by DR.B ANILKUMAR,@ 407 THARNAKA,HYDERABAD, Telangana state ,published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 ,Warangal Dist.Teangana state , EDITER DR.B.ANILKUMAR,RNI NO TELTEL/2021/81079,cell : 7702866885,vijethatelugudaily@gmail.com